జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

రంగారెడ్డి | సోమవారం 11 మే 2026 | సంపుటి : 16 | సంచిక : 286 | పేజీలు : 8 | వెల : 1/- | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం – పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ – 1946, ఆషాఢము 17 పుర్ణిమంతా – 2081, ఆషాఢము 16 అమాంత – 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from RANGAREDDY, WARANGAL, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528



# తెలంగాణ అభివృద్ధికి బీజేపీ కట్టుబడి ఉంది

**బోయిన్ పల్లి,మే 10.(ప్రజా జ్యోతి):**

సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన బీజేపీ భారీ బహిరంగ సభలో కేంద్ర మంత్రి జి కిషన్ రెడ్డి పాల్గొని కాంగ్రెస్ మరియు బీఆర్ఎస్ ప్రభుత్వాలపై తీవ్ర విమర్శలు చేశారు. గత పదేళ్ల కేసీఆర్ కుటుంబ పాలనలో, గత రెండున్నరేళ్లుగా సోనియా గాంధీ కుటుంబ ఆధీనంలోని కాంగ్రెస్ పాలనలో తెలంగాణ బందీగా మారిందని విమర్శించారు. కుటుంబ, అవినీతి రాజకీయాల నుంచి తెలంగాణను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలపై ఉందన్నారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయకుండా గాలికొదిలేసిందని, రాష్ట్ర నిధులను ఢిల్లీకి మోయడమే పనిగా పెట్టుకుందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధికి వేల కోట్ల రూపాయల నిధులు కేటాయిస్తున్నప్పటికీ, కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ విమర్శలతో తప్పుడు ఆరోపణలు చేస్తోందని మండిపడ్డారు.సన్నబియ్యం పథకానికి కేంద్ర ప్రభుత్వం 80 శాతం నిధులు అందిస్తోందని తెలిపారు. తెలంగాణలో జాతీయ రహదారుల అభివృద్ధి కోసం రూ.1.85 లక్షల కోట్లు మంజూరు చేశామని, రాష్ట్రానికి ఐదు వందే భారత్ రైళ్లు, ఆరు అమృత భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు ఇచ్చామని పేర్కొన్నారు. అలాగే 42 రైల్వే స్టేషన్లను ఆధునీకరిస్తున్నామని, తెలంగాణకు మూడు బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టులను కేటాయించామని వెల్లడించారు.ఈ అభివృద్ధి పనులు రాహుల్ గాంధీ ఇచ్చారా? లేక కేసీఆర్ తెచ్చారా? అని ప్రశ్నించిన కిషన్ రెడ్డి , బీజేపీ ఇచ్చిన హామీలను తప్పకుండా అమలు చేసే పార్టీ అని స్పష్టం చేశారు. అందుకే ప్రజలు వరుసగా మూడుసార్లు కేంద్రంలో బీజేపీకి అధికారాన్ని ఇచ్చారని, ప్రస్తుతం దేశంలోని 21 రాష్ట్రాల్లో బీజేపీ ప్రభుత్వాలు ఉన్నాయని తెలిపారు. గత పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణలో ఎనిమిది ఎంపీ స్థానాలు గెలిచామని గుర్తుచేసిన ఆయన, రానున్న రోజుల్లో రాష్ట్రంలో కూడా బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీల పేరుతో ప్రజలను మోసం చేసిందని విమర్శిస్తూ, బీజేపీ మాత్రం మాట ఇస్తే తప్పకుండా నిలబెట్టుకునే పార్టీ అని అన్నారు.



# కట్టను ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

**సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు అంజయ్య**

**ఎర్రకుంట చెరువు కట్ట ధ్వంసం.. నాయకుల పరిశీలన**

**యధావిధిగా నిర్మించి చెరువులో మట్టిని తొలగించాలి**

**కలెక్టర్, ఇరిగేషన్, హైడ్రా అధికారుల్ని కలుస్తాం**

**లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళనకు పూనుకుంటాం**



**యాచారం, మే 10 (ప్రజాజ్యోతి):**

స్థానిక ప్రజా ప్రతినిధుల అండదండలతో కొందరు భూస్వాములు యదేచ్ఛగా స్థానిక చెరువును ధ్వంసం చేసి ఆక్రమణలకు పాల్పడుతున్నారని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అంజయ్య ఆరోపించారు. ధర్మన్నగూడలో భూస్వాములు ఎర్రకుంట చెరువు కట్టను ధ్వంసం చేసిన ప్రదేశాన్ని సిపిఎం పార్టీ బృందం పరిశీలించింది. అంజయ్య మాట్లాడుతూ.. ఎర్రగుంట చెరువుకు కాకతీయులనాటి నుంచి చారిత్రాత్మక నేపథ్యం ఉందని ఈ చిన్న చెరువే గ్రామానికి ప్రధాన నీటి ఆధారమని మూగజీవాలకు నీరు అందేదని చెప్పారు. పట్టా భూముల సర్వే నెంబర్లను అనుసరించి "మా పట్టా భూమిలో చెరువు, కట్ట ఉన్నాయి" అన్న సాకుతో భూస్వాములు యథేచ్ఛగా కట్టను ధ్వంసం చేశారని అన్నారు. నీళ్లు నిలిచే స్థలంలో మట్టి నింపి కబ్జా చేసే ప్రయత్నం చేస్తున్నారని, ఇతర పొలాల నుండి చెరువులోకి నీళ్లు వచ్చే కాలువలను కూడా మూసివేశారని తెలిపారు. ఈ విషయంపై కలెక్టర్, ఇరిగేషన్, హైడ్రా అధికారులను కలుస్తామని తెలిపారు. అధికారులు వెంటనే స్పందించి కట్టను ధ్వంసం చేసిన భూస్వాములపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కట్టను యథావిధిగా పునర్నిర్మించి చెరువులో పోసిన మట్టిని తొలగించాలని విజ్ఞప్తి చేశారు. లేని యెడల సిపిఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనకు పూనుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

# మదర్స్ డే సందర్భంగా ఉచిత పంపిణీ కార్యక్రమం...

## అవసరమైన వారికి తోడుగా జి. హరి ప్రకాష్

**అల్వాల్‌లో సేవా కార్యక్రమం ఘనంగా**

**అల్వాల్, మే 10(ప్రజా జ్యోతి)**




మదర్స్ డే సందర్భంగా అల్వాల్ ప్రాంతంలో ప్రత్యేక ఉచిత పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సేవా కార్యక్రమాన్ని సామాజిక సేవకుడు జి. హరి ప్రకాష్ ఆధ్వర్యంలో నిర్వహించి, అవసరమైన వారికి సహాయం అందించారు. ఈ సందర్భంగా జి. హరి ప్రకాష్ మాట్లాడుతూ, తల్లి ప్రేమకు సమానమైనది ఈ లోకంలో మరొకటి లేదని పేర్కొన్నారు. తల్లులు తమ కుటుంబాల కోసం చేసే త్యాగాలు, కష్టాలు ఎప్పటికీ మరువలేనివని ఆయన అన్నారు. మదర్స్ డే సందర్భంగా తల్లుల పట్ల గౌరవాన్ని వ్యక్తం చేయడం మాత్రమే కాకుండా, సమాజంలో అవసరమైన వారికి సహాయం చేయడం ద్వారా వారి ఆశయాలను కొనసాగించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా పేద మరియు నిరుపేద కుటుంబాలకు అవసరమైన నిత్యావసర వస్తువులను ఉచితంగా పంపిణీ చేశారు. మహిళలు, వృద్ధులు, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలు ఈ సహాయాన్ని అందుకుని ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమ స్థలంలో హర్షాతిరేక వాతావరణం నెలకొంది. స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. జి. హరి ప్రకాష్ చేపట్టిన ఈ సేవా కార్యక్రమంపై వారు ప్రశంసలు వ్యక్తం చేశారు. ఇలాంటి కార్యక్రమాలు మరింతగా నిర్వహించి సమాజానికి సేవ చేయాలని కోరారు. మొత్తంగా మదర్స్ డే సందర్భంగా అల్వాల్‌లో నిర్వహించిన ఈ ఉచిత పంపిణీ కార్యక్రమం సేవా స్ఫూర్తికి నిదర్శనంగా నిలిచింది. తల్లుల పట్ల గౌరవాన్ని వ్యక్తం చేస్తూనే, అవసరమైన వారికి చేయూతనందించిన ఈ కార్యక్రమం అందరి హృదయాలను తాకింది.

# ఓఆర్ఆర్ పై ఘోర రోడ్డు ప్రమాదం...

**నుజునుజ్జైన కారు.. ఇద్దరి మృతి**

**ఎగ్జిట్ 12 బొంగులూరు సమీపంలో ప్రమాదం..**

**ఇబ్రహీంపట్నం 10 మే ప్రజాజ్యోతి:**



ఆదిభట్ల పోలీస్ స్టేషన్ పరిధి ఎగ్జిట్ 12 బొంగులూరు సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం... ఆదివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, నెల్లూరు జిల్లాకు చెందిన, కత్తి భరత్ కాంత్, గూడ సాయి త్రిలోక్ అనే ఇద్దరు వ్యక్తులు, ఆంధ్ర నుంచి హైదరాబాద్ వెళుతున్న క్రమంలో బొంగులూరు సమీపంలో ఓఆర్ఆర్ పై, కారు డ్రైవర్ అతి వేగంగా నిర్లక్ష్యంతో వెళ్తూ, ముందు వెళ్తున్న కంటైనర్ వాహనాన్ని వెనుక నుంచి ఢీకొట్టడంతో, కారు నుజ్జు నుజ్జు కావడంతో, ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందారు. ఓఆర్ఆర్ రూట్ పెట్రోలింగ్ ఆఫీసర్ శ్రీకాంత్ పోలీసులకు సమాచారం ఇవ్వడంతో, ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కారు నుంచి మృతదేహాలను వెలికి తీసి పోస్టుమార్టం నిమిత్తం నగరంలోని ఉస్మానియా దవఖానకు తరలించినట్లు పోలీసులు వెల్లడించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# వడ్డెర కార్పొరేషన్ చైర్మన్‌గా గుంజా రేణుక నారాయణ

**రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు హర్షనీయం**

**కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి వరికుప్పల సుధాకర్**

**యాచారం, మే 10 (ప్రజాజ్యోతి):**



రాష్ట్ర ప్రభుత్వము నూతనంగా వడ్డెర కార్పొరేషన్ ను ఏర్పాటు చేసి, చైర్మన్ గా వడ్డెర సామాజికవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ మహిళా నాయకురాలు గుంజా రేణుక నారాయణని చైర్మన్ గా నియమించిన సందర్భంగా కాంగ్రెస్ జిల్లా అధికారప్రతినిధి వరికుప్పల సుధాకర్, నల్గొండ జిల్లా మీడియా కమ్యూనికేషన్ జిల్లా కన్వీనర్ నర్రా బాలు మర్యాదపూర్వకంగా కలసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. సుధాకర్ మాట్లాడుతూ వడ్డెర జాతిని, వడ్డెర్ల కష్టాన్ని గుర్తించి వడ్డెర జాతి కోరిక మేరకు వడ్డెర కార్పొరేషన్ ను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన మాట ప్రకారము మాట నిలబెట్టుకుని వడ్డెర కార్పొరేషన్ ను ఏర్పాటు చేసిన కాంగ్రెస్ అధినాయకత్వానికి ధన్యవాదాలు తెలిపారు. వడ్డెర్లను ఎస్ .టి .జాబితాలో చేర్పించే ప్రధాన డిమాండ్ ను ప్రభుత్వము దృష్టికి తీసుకుపోవాలని, వడ్డెర జాతి కి ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరారు.

# కిషన్ ప్రసాద్ జ్ఞాపకార్థం బిపిఎల్ క్రికెట్ టోర్నమెంట్







-విన్నర్ కు రూ 45000 రన్నర్ కు రూ 25000

-క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన

-సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్

-బిపిఎల్ క్రికెట్ టోర్నమెంట్ మొదటి విజేత

-వివిస్ చాంపియన్ టీం కెప్టెన్ జంగం వీరయ్య

**బషీరాబాద్ మే 10 ప్రజా జ్యోతి :** వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండల కేంద్రంలో గోసైసేన్ గ్రౌండ్లో ఆదివారం కీ.శే. శ్రీ. పి. కిషన్ ప్రసాద్ జ్ఞాపకార్థం బిపిఎల్ క్రికెట్ టోర్నమెంట్ ను సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్ ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగావారు మాట్లాడుతూ మా తండ్రి పి కిషన్ ప్రసాద్ జ్ఞాపకార్థం సందర్భంగా క్రికెట్ బిపిఎల్ టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు ఈటోర్నమెంట్లో సుమారు మొత్తం 10 జట్లు పాల్గొంటున్నాయని తెలిపారు. విజేత జట్టుకు విన్నర్ ప్రైస్ 45 వేల రూపాయలు, రన్నర్ ప్రైస్ 25 వేలు నగదు బహుమతులు అందజేయనున్నట్లు వెల్లడించారు క్రీడలు యువతలో క్రమశిక్షణ ఐక్యత పెంపొందిస్తాయని ఆయన అన్నారు

**టోర్నమెంట్ మొదటి రోజు విజేత వివిస్ చాంపియన్ విన్నర్ టీం జంగం వీరయ్య అల్లపూర్ సర్పంచ్**

బిపిఎల్ క్రికెట్ టోర్నమెంట్ మొదటిరోజు వివిస్ ఛాంపియన్ వర్సెస్ అర్జున్ వారియర్స్ రెండు జట్లు తలపడగా ఈ రెండు జట్లలో వి ఎస్ ఛాంపియన్ గెలుపొందడం జరిగింది, టీం కెప్టెన్ అల్లాపూర్ సర్పంచ్ జంగం వీరయ్య, టీం స్పాన్సర్ శ్రీను, శివ, రాములు, బస్వరాజ్ రాజ్. వివిస్ ఛాంపియన్ గెలుపొందడంతో టీం కెప్టెన్ ఆధ్వర్యంలో బిపిఎల్ క్రికెట్ టోర్నమెంట్ మేనేజ్మెంట్ వారు గెలుపొందిన టీంకు ట్రోఫీని అందజేసి అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా మహిళా అధ్యక్షురాలు జానకి, ఏఎంసి వైస్ డైరెక్టర్ అనుప్, ఆర్ఎంపీ డాక్టర్ నర్సింలు, శ్రీకాంత్ , రాము, నరేష, రియాజ్ షేక్ సైబన్, సంతోష్, వివిధ గ్రామాల నుంచి వచ్చిన క్రికెట్ క్రీడాకారులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# భైకును ఇసుక ట్రాక్టర్ ఢీ. ..







- వ్యకికి గాయాలు, మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్కు తరలింపు

**యాలాల (మే 10) ప్రజా జ్యోతి:** ఇసుక ట్రాక్టర్ అదుపుతప్పి బైకును ఢీ కొట్టింది. బైకుపై ఉన్న వ్యక్తికి తీవ్రగాయాలు అయ్యాయి. ఈ సంఘటన ఆదివారం యాలాల మండలం దౌలాపూర్ గ్రామ సమీపంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి.తాండూరు కాగ్నానది నుంచి కోడంగల్ వైపు ఓ ట్రాక్టర్ ఇసుకను తరలిస్తోంది.అతివేగంగా వెళుతున్న ట్రాక్టర్ ముందు టైర్ అకస్మాత్తుగా పేలిపోయింది. దీంతో అదుపు తప్పింది.అదే సమయంలో కోడంగల్ వైపు నుంచి తాండూరు వైపు బైకుపై ఉన్న మోహిజ్ అనే ప్రయాణికుడి మీదకు దూసుకెళ్లింది. ఈ క్రమంలో బైకుపై ఉన్న మోహిజ్ ఎడమ కాలు విరిగిపోయి..తీవ్ర రక్తగాయాలయ్యాయి. స్థానికులు వెంటనే స్పందించి వాళ్ల కుటుంబ సభ్యులు కారు ద్వారా తాండూరులోని ప్రభుత్వ జిల్లా ఆసుపత్రికి తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం మోహిద్ను వైద్యులు హైదరాబాద్కు రిఫర్ చేశారు.ఈ మేరకు అతన్ని కుటుంబ సభ్యులు హైదరాబాద్కు తరలించారు.కుమారుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ విఠల్ రెడ్డి తెలిపారు.

# ఓల్డ్ బోయిన్ పల్లి లో ఘనంగా మాతృ దినోత్సవ వేడుకలు







- తల్లికి పాదపూజ చేసిన మాజీ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్

**బోయిన్ పల్లి, మే 10.(ప్రజా జ్యోతి):** ఓల్డ్ బోయిన్ పల్లి 262వ డివిజన్ అస్మత్పేట్ 264వ డివిజన్ పరిధిలోని మల్లికార్జున్ నగర్ కాలనీ రోడ్ నెంబర్--1లో, ,262వ డివిజన్ మాజీ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ నివాసంలో మాతృ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సుమారు వందమంది మాతృమూర్తులను ప్రత్యేకంగా సన్మానించగా, వారి కుమారులు పాదాభివందనం చేసి ఆశీర్వాదాలు పొందారు. కార్యక్రమం భావోద్వేగభరిత వాతావరణంలో జరిగింది.ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ తన తల్లి ముద్దం లక్ష్మమ్మకు పాదపూజ నిర్వహించి ఆమె ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, సృష్టికి మూలం అమ్మ. అమ్మ లేనిదే సృష్టి లేదు. భగవంతుడు కూడా అమ్మ గర్భం నుంచే జన్మిస్తాడు. అమ్మ ముక్కోటి దేవతలకు ఆరాధ్య దైవం" అని అన్నారు.తల్లిదండ్రుల ఆశీర్వాద బలంతోనే ప్రతి ఒక్కరూ జీవితంలో ఉన్నత స్థాయికి ఎదుగుతారని పేర్కొన్నారు. ప్రతి వ్యక్తి తమ తల్లిదండ్రులతో పాటు భార్య, సోదరీమణులను గౌరవంగా చూసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డివిజన్కు చెందిన సీనియర్ మహిళలు, సీనియర్ నాయకులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చంద్రపాల్ రెడ్డికి భవిష్యత్తులో మంచి పదవులు

షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

చంద్రపాల్ రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే శంకర్,మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి



**కొత్తూర్ మే 10 (ప్రజా జ్యోతి):** చంద్రపాల్ రెడ్డికి భవిష్యత్తులో మంచి పదవులు వస్తాయని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు.నందిగామ మాజీ ఎంపీటీసీ,మాజీ కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు పుట్టినరోజు సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి శాలువాతో సన్మానించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నందిగామ మండలంలో పార్టీ బలోపేతంలో చంద్రపాల్ రెడ్డి పాత్ర ప్రశంసనీయమని కొనియాడారు. నిరంతరం ప్రజల మధ్య ఉంటూ సేవా కార్యక్రమాల్లో పాల్గొనే యువ నాయకుడు చంద్రపాల్ రెడ్డికి యువతలో మంచి ఆదరణ ఉందన్నారు.భవిష్యత్తు లో ఆయన మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాక్షించారు.



## ప్రజల సమస్యల పరిష్కారానికి బాధ్యతగా కృషి చేస్తున్న ఎమ్మెల్యే శ్రీగణేష్

- ప్రతిరోజూ ప్రజలను కలుసుకుని సమస్యలు వింటున్న కంటోన్మెంట్ ఎమ్మెల్యే

-అధికారులతో సమన్వయంగా వేగవంతమైన చర్యలు



**బోయిన్ పల్లి, మే 10.(ప్రజా జ్యోతి):** కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ ప్రజల సమస్యల పరిష్కారానికి బాధ్యతగా కృషి చేస్తూ ప్రతిరోజూ తన కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటున్నారు. ప్రజలు నేరుగా వచ్చి తమ సమస్యలను తెలియజేసే విధంగా ప్రత్యేక సమయాలను కేటాయించి, వారి సమస్యలను సావధానంగా వింటూ వెంటనే పరిష్కారానికి చర్యలు చేపడుతున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ మాట్లాడుతూ, ప్రజా సమస్యలను పరిష్కరించడం ప్రజాప్రతినిధుల ప్రధాన బాధ్యత అని తెలిపారు.తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు, విద్యుత్ వంటి పలు స్థానిక సమస్యలపై అధికారులతో నిరంతరం సమన్వయం చేస్తూ వేగంగా పరిష్కారం చూపించేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు.ప్రజలకు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండటం ఎంతో సంతోషంగా ఉందని, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకునే విధంగా మరింత బాధ్యతతో పనిచేస్తానని ఎమ్మెల్యే శ్రీగణేష్ తెలిపారు.ప్రజలు కూడా తమ సమస్యలను నేరుగా తెలియజేస్తుండటంతో వాటి పరిష్కారం మరింత సులభమవుతోందని ఆయన పేర్కొన్నారు.



## పది ఫెయిల్ అయిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు -మండల విద్యాధికారి ఇందుప్రియ



**తాండూరు మే 10 ప్రజా జ్యోతి :-** 2025 -26 విద్యా సంవత్సరంలో పదవ తరగతిలో పరీక్షలకు హాజరై ఫెయిల్ అయిన విద్యార్థులకు ప్రభుత్వం ద్వారా ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు తాండూరు మండల విద్యాధికారి ఇందుప్రియ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తాండూరు .నియోజకవర్గంలోని తాండూర్, యాలాల, బషీరాబాద్, పెద్దేముల్, మండలాల్లోని ప్రభుత్వ పాఠశాలలలో చదువుకొని ఫెయిల్ అయిన విద్యార్థులకు తాండూరు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఉన్నత పాఠశాలలో ఈనెల 12 నుండి సప్లమెంటరీ పరీక్షలకు సిద్ధం కావడం కోసం శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఇట్టి శిక్షణ తరగతులకు హాజరయ్యే విద్యార్థులు ముందుగానే పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



**దోమ మే 10 ( ప్రజా జ్యోతి ) :** మండల పరిధిలోని మోత్కూర్ గ్రామంలో 37 వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును వన్నె కారి అమరేష్ తల్లి సులోచన కు పరిగి శాసనసభ్యులు రామ్మోహన్ రెడ్డి సహకారంతో స్థానిక సర్పంచ్ ఆనంద్ కుమార్ మరియు ఉద్యోగ సంఘం అధ్యక్షులు రామకృష్ణ ధనేశ్వర్ అందజేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఎర్ర సారంగీ వార్డ్ మెంబర్స్ సంపెల్లి చెన్నయ్య గాయత్రి,సంపెల్లి మల్లేష్ మరియు కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుండెమళ్ళ మొగులయ్య,సండి క్రిష్ణయ్య తదితరులు పాల్గొనడం జరిగింది.

## మంచినీటి పైపులైటు సమస్యను పరిష్కరించండి,

- ఎమ్మెల్యేకు వినతి పత్రం ఇచ్చిన హెచ్ఎంటి నగర్ డివిజన్ రాఘవేంద్ర కాలనీ సంక్షేమ సంఘం,



**ఉప్పల్,మే10, ప్రజాజ్యోతి:** హెచ్ఎంటి నగర్ డివిజన్ శ్రీ రాఘవేంద్ర నగర్ కాలనీలో డ్రైనేజీ పనులు పూర్తయ్యాయి అలాగే సిమెంటు రోడ్ల కొరకు నిధులు మంజూరై పనులు ప్రారంభించడానికి అధికారులు కాంట్రాక్టర్ రెడీగా ఉన్నారు కానీ మంచి నీటి పైప్లైన్లు సుమారు 8 అడుగుల కింద ఉండటం వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నాశీ అని తక్షణమే మంచినీటి పైప్లైన్లు కొత్తవి వేయించాలని ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి ని కలిసి వినతిపత్రం అందజేసిన శ్రీ రాఘవేంద్ర నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు సమస్య విన్న వెంటనే ఎమ్మెల్యే జలమండలి జనరల్ మేనేజర్ సంతోష్ తో మాట్లాడి తక్షణమే ప్రతిపాదనలు తయారు చేసి ఇవ్వాలని సూచించారు .ఈ కార్యక్రమంలోమక్తల శేఖర్ గౌడ్ సంఘం యాదగిరి శ్రీనివాస్ రెడ్డి వెంకట్ రెడ్డి లింగం యాదవ్ ప్రవీణ్ సాయి జెన్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు

## కళ్యాణ పూరి కమ్యూనిటీ హాల్ తో ఉచిత (కంటి పరీక్ష )ఐ క్యాంపు

నెర్ధం బాలయ్య భాగ్యలక్ష్మి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత కళ్లద్దాల పంపిణీ

ముఖ్యఅతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్,మే10, ప్రజాజ్యోతి :** ఉప్పల్ నియోజకవర్గంలో కళ్యాణ పూరి కమిటీ హాల్ లోనేర్ధం బాలయ్య భాగ్యలక్ష్మి ట్రస్ట్ చైర్మన్ నేర్ధం భాస్కర్ గౌడ్ ఆధ్వర్యంలో డాక్టర్ మనుష్ గౌడ్ బాలకృష్ణ గౌడ్ ( హైదరాబాద్ యూత్ అసెంబ్లీ టీం ) సహకారంతో ఉచిత కంటి పరీక్ష అద్దాలు హోమియో పరీక్ష చేసి ఉచిత మందుల 450 మందికి పంపిణీ చేశారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కంటెస్టెడ్ ఎంపీ మల్కాజిగిరి రాగిడి లక్ష్మారెడ్డి కాలనీప్రెసిడెంట్ శివరాంరాజ్ సెక్రటరీ వికాస్ కమిటీ మెంబర్స్ నరేష్ లింగం గౌడ్ బజార్ జగన్ గౌడ్ బాల్రెడ్డి రూకమ్మ మధుసూదన్ రెడ్డి టీజీ గౌడ్ పాపి రెడ్డి శ్రీనివాస్ జల్లిమోహన్ తదితరులు పాల్గొన్నారు

## కడెంపల్లి వినయ్ గౌడ్ దశదిన కర్మ

హాజరై నివాళులర్పించిన ఎమ్మెల్సీ నాగరికుంట నవీన్ కుమార్ రెడ్డి



**కొత్తూర్ మే 10 (ప్రజా జ్యోతి):** కొత్తూర్ మున్సిపాలిటీకి చెందిన బిజెపి పార్టీ సీనియర్ నాయకుడు కడెంపల్లి సదానందం గౌడ్ కుమారుడు వినయ్ గౌడ్ దశదిన కర్మకు ఎమ్మెల్సీ నాగరికుంట నవీన్ కుమార్ రెడ్డి హాజరై ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం కుటుంబం సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్,మాజీ ఎంపీటీసీ రాజేందర్ గౌడ్,యువ నాయకుడు శివ చారి,కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ కార్పొరేటర్ బన్నాల గీతకు జన్మదిన శుభాకాంక్షలు



– చిల్కానగర్/ బీరప్ప గడ్డ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు





**ఉప్పల్,మే 10,ప్రజా జ్యోతి :** చిల్కానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ జన్మదినాన్ని బిఆర్ఎస్ పార్టీ చిల్కానగర్ బీరప్పగడ్డ నాయకులు బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో అంగరంగ వైభవంగా జరిగాయి. బన్నాల గీత కు శాలువా తో సత్కరించి పూల బొకే అందజేసి భారీ కేక్ కట్ చేయించి బాణా సంచార కాల్చి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు కార్యక్రమంలో చిల్కానగర్ బీరప్ప గడ్డ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మహిళా నాయకురాలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు అనంతరం గీతా ప్రవీణ్ మాట్లాడుతూ పార్టీ కార్యాలయానికి వచ్చి వారికీ జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి వారి హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలిపారు.

# కొత్తూరు లో ఘనంగా మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ జన్మదిన వేడుకలు

**– తాజా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక దేవేందర్ యాదవ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సబురాలు జరుపుకున్న పార్టీ శ్రేణులు, అభిమానులు**

**– పాల్గొన్న బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్,ఎమ్మె సత్యనారాయణ**







**కొత్తూర్ మే 10 (ప్రజా జ్యోతి):** మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ జన్మదిన పురస్కరించుకొని కొత్తూరు మండల కేంద్రంలో తాజా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక దేవేందర్ యాదవ్,మండల అధ్యక్షుడు మెండే కృష్ణయ్య యాదవ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, అభిమానులు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..తమ అభిమాన నాయకుడు ఆయురారోగ్యాలతో ఉండి మరో మరో ఎమ్మెల్యే కావాలని ఆకాంక్షించారు.మంచి మనస్సున్న నేత అంజయ్య యాదవ్ అని,ఎంతోమంది పేదల పక్షాన నిలిచి సేవ చేశారని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నేతలు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్,ఎమ్మె సత్యనారాయణ,ఉప సర్పంచ్ లు రాములు గౌడ్,మీసాల ఆరోగ్యం,తాజా మాజీ వైస్ చైర్మన్ డోలి రవీందర్,తాజా మాజీ కౌన్సిలర్స్ మాధవి గోపాల్ గౌడ్,కోస్గి శ్రీనివాస్,బ్యాగరి ప్రసన్న లత యాదయ్య,మాజీ సర్పంచ్ బ్యాగరి సత్తయ్య,మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ దేశాల భీమయ్య,కర్రోళ్ల లక్ష్మయ్య,దామోదర్ రెడ్డి, కుమ్మరిగూడెం వెంకటేష్,బిఆర్ఎస్ పార్టీ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, జంగయ్య,మధుసూదన్ రావు, బ్యాగరి రాజు,జంగగళ్ళ శివకుమార్, జోగు బాలరాజ్, పద్మా రెడ్డి,సిటీ కేబుల్ వెంకటేష్,పాండు, గూడూరు సురేష్,సుధాకర్, శ్రీశైలం,కరాటే నరసింహ,జంగగళ్ళ ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ మెనీ శిల్పారామం లో సామస్కృతిక కార్యక్రమాలు

అలరించిన కూచిపూడి నృత్య ప్రదర్శన





**ఉప్పల్, మే10, ప్రజా జ్యోతి :** ఉప్పల్ మినీ శిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఆదివారం శివ చంద్ర లహరి కూచిపూడి డాన్స్ అకాడమీ శిష్యుల కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. నమో నమో, తాండవ నృత్యకారి, బ్రహ్మాంజలి, శివుడు తాండవమాడే , జాలరులు కురియగా, హర శంకర, నీల మేఘ శరీర, తిల్లాన అంశాలను కళాకారులూ రష్మీ, సుధీక్ష, రమ్యశ్రీ, వైష్ణవి, రియా, దీప్తి సాయి, సహస్ర, నాగ శరణ్య, వైష్ణవి, మయూరి, రామావర్షిణి, నందన, సాన్విరెడ్డి సమీక్షా, తనయరెడ్డి, గీతికా, శ్రీప్రగ్వి, మేఘన, అక్షయ, దావన మొదలైనవారు ప్రదర్శించి మెప్పించారు.

## మోడీ సభకు మార్నేని ఫణీంద్ర





**ఉప్పల్, మే10,ప్రజా జ్యోతి:** పరేడ్ గ్రౌండ్లో జరగనున్న భారత ప్రధాని నరేంద్ర మోడీ భారీ బహిరంగ సభకు ఉప్పల్ డివిజన్ అధ్యక్షులు మార్నేని ఫణీంద్ర ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున రెండు బస్సు లలో తరలి వెళ్లడం జరిగింది ఈ కార్యక్రమాన్ని సీనియర్ బిజెపి నాయకులు ధర్మారెడ్డి బలవంత చారి జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు

# చాకలిగూడ శివాలయ అభివృద్ధికి ప్రవీణ్ కుమార్ విరాళం

**రూ.50 వేల నగదు, 150 సిమెంట్ సంచులు అందజేసిన 9వ వార్డ్ సభ్యులు**





**మొయినాబాద్, మే 10 (ప్రజా జ్యోతి):** మొయినాబాద్ మండల పరిధిలోని చాకలిగూడ గ్రామ శివాలయ అభివృద్ధి పనులకు 9వ వార్డ్ మెంబర్ కడియాల ప్రవీణ్ కుమార్ ఉదారంగా సహాయం అందించారు. ఆలయ నిర్మాణ పనులు వేగంగా పూర్తయ్యేలా రూ.50 వేల నగదు సహాయంతో పాటు 150 సంచుల సిమెంట్ను విరాళంగా ఇచ్చారు. గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం మరింత బలపడాలని, ఆలయం అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తూ ఈ సహాయం చేసినట్లు ఆయన తెలిపారు. ప్రవీణ్ కుమార్ చేసిన సహాయంపై గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. గ్రామాభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు ముందుండి సహకరించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఆలయ నిర్మాణం పూర్తి చేసేందుకు గ్రామస్తులు కూడా ఐక్యంగా ముందుకు రావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కమ్మెట మల్లేష్, రాజు గౌడ్, లక్ష్మి నారాయణ, మల్లేష్ గౌడ్, పెద్దబాయి లక్ష్మయ్య, రజినీకాంత్ గౌడ్, కడియాల నవీన్, కమ్మెట కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# యెన్కెపల్లి లో కల్యాణ కానుక పథకం ద్వారా రూ.25 వేల సహాయం

**– ఎన్నికల హామీని నిలబెట్టుకున్న యెన్కెపల్లి 11వ వార్డు కౌన్సిలర్ మహేష్**





**మొయినాబాద్, మే 10 (ప్రజా జ్యోతి):** మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని యెన్కెపల్లి 11వ వార్డు కౌన్సిలర్ మద్దప్యాగు మహేష్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని అమలు చేస్తూ మరోసారి ప్రజల ప్రశంసలు అందుకున్నారు. ప్రతి ఆడబిడ్డ వివాహానికి "కల్యాణ కానుక" పథకం కింద రూ.25,000 ఆర్థిక సహాయం అందిస్తానని ప్రకటించిన ఆయన, ఆ హామీ మేరకు ఈ రోజు ఎలుకల నరసింహ కుమార్తె వివాహ సందర్భంగా రూ.25 వేల చెక్కును అందజేశారు.

ఈ సందర్భంగా కౌన్సిలర్ మహేష్ మాట్లాడుతూ, ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు అండగా నిలవడమే తన లక్ష్యమని తెలిపారు. అర్హులైన ప్రతి ఆడపిల్ల వివాహానికి తన వంతు సహాయం అందిస్తూ ప్రజలకు సేవ చేయడం ఆనందంగా ఉందన్నారు. ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని ఎప్పటికీ నిలబెట్టుకుంటానని పేర్కొన్నారు.

స్థానిక ప్రజలు మహేష్ సేవా కార్యక్రమాలను అభినందిస్తూ, ఇచ్చిన మాటను నిలబెట్టుకునే నాయకులు సమాజానికి ఆదర్శమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు, యువకులు న్యాలటి శ్రీకాంత్ , గోపాల్, మహేష్ లడ్డు, ప్రశాంత్ , శ్రీకాంత్, శివ కుమార్ లక్కీ, మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## నాగోల్ నాలుగు దిక్కులు కాషాయమయం

చలో పరేడ్ గ్రౌండ్స్ కార్యక్రమం విజయవంతం



**రంగారెడ్డి జిల్లా ఎల్బీనగర్ (ప్రజా జ్యోతి) ప్రతినిధి:** భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ తెలంగాణ పర్యటన సందర్భంగా సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్లో నిర్వహించనున్న జనఆగ్రహ భారీ బహిరంగ సభకు నాగోల్ డివిజన్ నుంచి బీజేపీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో బయలుదేరారు. ఈ కార్యక్రమాన్ని నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణ సురేంద్ర యాదవ్ జెండా ఊపి ప్రారంభించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రధాని మోదీ అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని పేర్కొన్నారు. తెలంగాణలో బీజేపీని మరింత బలోపేతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు, మహిళా కార్యకర్తలు, యువ నాయకులు మరియు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కంటోన్మెంట్ మాజీ బెవరేజెస్ చైర్మన్ గజ్జల నగేష్కు జన్మదిన శుభాకాంక్షలు





**బోయిన్ పల్లి, మే 10.(ప్రజా జ్యోతి):** కంటోన్మెంట్ నియోజకవర్గ కంటెస్టెడ్ ఎమ్మెల్యే, మాజీ బెవరేజెస్ చైర్మన్ గజ్జల నగేష్ జన్మదినం సందర్భంగా వారి నివాసంలో ఆదివారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డ్–5 బీఆర్ఎస్ పార్టీ నాయకులు రావుల సతీష్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి గజ్జల నగేష్కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డ్ నాయకులు శ్రీనివాస్, అరవింద్, సంతోష్, మధు, శ్రీకాంత్ తదితరులు పాల్గొని నగేష్ దీర్ఘాయుష్షుతో ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

## కాలనీ వాసులతో హుడా భారతి నగర్ పార్క్ పరిశీలించిన ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవి రెడ్డి సుధీర్ రెడ్డి



**రంగారెడ్డి జిల్లా ఎల్బీనగర్ ( ప్రజా జ్యోతి) ప్రతినిధి:** హస్తినాపురం డివిజన్ పరిధిలోని హుడా భారతి నగర్ పార్క్ను ఎల్బీ నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి కాలనీ వాసులతో కలిసి పరిశీలించారు. ఇప్పటికే పార్క్కు కాంపౌండ్ వాల్, ఫెన్సింగ్, వాచ్మన్ రూమ్, మూత్రశాలల నిర్మాణం పూర్తిచేసినట్లు తెలిపారు. హార్టికల్చర్ అధికారులతో మాట్లాడి ఆధునిక సౌకర్యాలతో పార్క్ అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. త్వరలో టెండర్ ప్రక్రియ పూర్తి చేసి అభివృద్ధి పనులు ప్రారంభిస్తామని వెల్లడించారు. కార్యక్రమంలో స్థానిక హస్తినాపురం డివిజన్ భారత అధ్యక్షులు అందోజు సత్యం చారి కాలనీ అధ్యక్షులు పివి మనలన్ సెక్రటరీ చల్ల శశి పాల్ రెడ్డి బొల్లంపల్లి రాజేష్ నరేష్ నర్సింగ్ రవి గౌడ్ నాయకులు, కాలనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే శ్రీగణేష్





**బోయిన్ పల్లి, మే 10.(ప్రజా జ్యోతి):** కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ ఆదివారం బోయిన్పల్లి ప్రగతి సంఘం ఆధ్వర్యంలో యాదవ భవన్లో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడంలో ఉచిత వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. సేవా కార్యక్రమాలకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని, సామాజిక బాధ్యతగా ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్న బోయిన్పల్లి ప్రగతి సంఘం సభ్యులను అభినందించారు.ఈ కార్యక్రమంలో ప్రగతి సంఘం సభ్యులు ఓం ప్రకాష్ యాదవ్, శ్రీనివాస్ ముదిరాజ్, హరీష్, యుగంధర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బల్వంత్ రెడ్డి, రియాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## మోడీ సభకు మార్నేని ఫణీంద్ర





**ఉప్పల్, మే10,ప్రజా జ్యోతి :** పరేడ్ గ్రౌండ్లో జరగనున్న భారత ప్రధాని నరేంద్ర మోడీ భారీ బహిరంగ సభకు ఉప్పల్ డివిజన్ అధ్యక్షులు మార్నేని ఫణీంద్ర ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు భారీ గా తరలి వెళ్లడం జరిగింది ఈ కార్యక్రమాన్ని సీనియర్ బిజెపి నాయకులు ధర్మారెడ్డి బలవంత చారి జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు

## బి కే ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సూరారం రాజీవ్ గృహకల్ప లో 36 వ ఉచిత వైద్య శిబిరం



**కుత్బుల్లాపూర్ మే 10(ప్రజా జ్యోతి ):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారం డివిజన్ రాజీవ్ గృహకల్పలో బి కేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 36 వ ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఫౌండేషన్ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ ప్రోటోకాల్ ఢ కోఆర్డినేటర్ కమిటీ వైస్ చైర్మన్ బొంగునూరి కిషోర్ రెడ్డి వైద్య శిబిరాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద మధ్యతరగతి ప్రజలు ఉచిత వైద్య సేవలు ఉపయోగించుకోవాలని అన్నారు. వైద్యంతో పాటు పేద మధ్యతరగతి పిల్లలకు విద్యకు ఎలాంటి ఇబ్బందులున్న బి కే ఆర్ ఫౌండేషన్ అండగా ఉంటుందన్నారు. కాలనీ ప్రజలకు సమస్యలు ఏమైనా ఉంటే సమస్య పరిష్కారమయ్యే వరకు అధికారులతో మాట్లాడి కృషి చేస్తానని తెలియజేశారు మాకు సహకరిస్తున్న సీఎంఆర్ హాస్పిటల్ వైద్య బృందానికి బిగ్ న్యూస్ యాజమాన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో వారితోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆర్ సాదు యాదవ్ నరసింహారెడ్డి గజేంద్ర ప్రజా గాయకుడు శంకర్ శ్రీశైలం యాదవ్ అరుణ్ రెడ్డి జగన్ ముదిరాజ్ మరియు రాజీవ్ గృహకల్ప కాలనీ ప్రజలు పాల్గొన్నారు

## నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా బీఆర్ఎస్ నాయకుడు మురళీ యాదవ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.



**కుత్బుల్లాపూర్ మే 10(ప్రజా జ్యోతి ):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దుండిగల్ సర్కిల్ , భౌరంపేట్ బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మురళీ యాదవ్ పుట్టినరోజు సందర్భంగా దుండిగల్ సర్కిల్ , భౌరంపేట్ మాజీ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి వారికి శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇంటితో పేదల కల సాకారం

– మున్సిపల్ చైర్మన్ దేవర సమతా వెంకట్ రెడ్డి





**చేవెళ్ల, మే 10(ప్రజా జ్యోతి):** పేద ప్రజలకు సొంతింటి కలను సాకారం చేయడంలో ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని చేవెళ్ల మున్సిపల్ చైర్మన్ దేవర సమతా వెంకట్ రెడ్డి అన్నారు. చేవెళ్ల పట్టణంలోని దామరగిద్ద వార్డులో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇంటిని ఆదివారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి గౌరవప్రదమైన నివాసం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం పేదల జీవితాల్లో నూతన ఆశలు నింపుతోందని పేర్కొన్నారు. అభివృద్ధిలో భాగంగా మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్, మాజీ సర్పంచ్ శైలజ ఆగిరెడ్డి, దామరగిద్ద కౌన్సిలర్ తాళ్లపల్లి నర్సింలు, మాజీ సర్పంచ్ మధుసూదన్ గుప్తా, వైస్ చైర్మన్ కాసుల రాము గౌడ్, కౌన్సిలర్లు మద్దెల శ్రీనివాస్, పెద్దోళ్ల దయాకర్, మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, మాజీ సర్పంచ్ పడాల ప్రభాకర్, మాజీ సొసైటీ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ మాల వెంకటయ్య, నాయకులు మహేందర్, ల్యాకత్, అంజయ్య, రాజు, యాదగిరి, స్వామి, రాంచందర్, నవీన్, భీమ్ రాజ్, మారుతీ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరాలు సమాజ ఆరోగ్యానికి వరం

– సామాజిక బాధ్యతతో ప్రతి ధనవంతుడు సమాజ సేవలో భాగస్వామి కావాలి

– కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్



**కూకట్ పల్లి, మే 10 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గంలో సేవా కార్యక్రమాలకు మరోసారి శ్రీకారం చుట్టిన టీపీసీసీ ఉపాధ్యక్షుడు, తెలంగాణ కమ్మ కార్పొరేషన్ చైర్మన్, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ సమాజంలో ఆర్థికంగా ఎదిగిన ప్రతి వ్యక్తి తన వంతు సామాజిక బాధ్యతగా పేద ప్రజలకు సేవ చేయాలనే దృక్పథం కలిగి ఉండాలని పేర్కొన్నారు. యశోద హాస్పిటల్ (హైటెక్ సిటీ) సౌజన్యంతో కాంగ్రెస్ పార్టీ నాయకుడు మండల సాయిబాబ చౌదరి ఆధ్వర్యంలో ఆదివారం వసంత్ నగర్ డివిజన్ పరిధిలోని సర్దార్ పటేల్ నగర్లో ఘనంగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బండి రమేష్ శిబిరాన్ని ప్రారంభించి ప్రజలతో మమేకమయ్యారు. అనంతరం ఆయన స్వయంగా పలు ఆరోగ్య పరీక్షలు చేయించుకుని ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వైద్య శిబిరానికి స్థానిక ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. సుమారు 350 మందికి పైగా ప్రజలకు వైద్యులు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వైద్య సూచనలు, సలహాలు అందజేశారు. రక్తపోటు, షుగర్, గుండె సంబంధిత సమస్యలు, సాధారణ ఆరోగ్య పరీక్షలు నిర్వహించడంతో పాటు అవసరమైన మందులను కూడా అందించారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ ప్రస్తుతం మారుతున్న జీవనశైలి కారణంగా అనేక ఆరోగ్య సమస్యలు పెరుగుతున్నాయి. అలాంటి పరిస్థితుల్లో ప్రజలు తరచూ వైద్య పరీక్షలు చేయించుకోవడం చాలా అవసరం. ముందస్తు జాగ్రత్తల ద్వారా అనేక వ్యాధులను తొలి దశలోనే గుర్తించి నివారించవచ్చు. ఆరోగ్యమే మహాభాగ్యం అనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలి" అని అన్నారు. ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు పేద, మధ్యతరగతి ప్రజలకు ఎంతో ఉపయోగకరమని, సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగాలని ఆయన ఆకాంక్షించారు. ప్రజల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతున్న యశోద హాస్పిటల్ యాజమాన్యాన్ని, కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించిన మండల సాయిబాబ చౌదరిని ఆయన అభినందించారు.

ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, గాలి బాలాజీ, గంధం రాజు, కొప్పిశెట్టి దినేష్ కుమార్, సాయి తులసి, వాసు తదితరులు పాల్గొని శిబిరం విజయవంతానికి సహకరించారు.

# టీవీకే విజయంతో తమిళనాడులో కొత్త రాజకీయ అధ్యాయం

– ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన విజయ్‌కి కర్క నాగరాజు హృదయపూర్వక శుభాకాంక్షలు



**బాలానగర్, మే 10 (ప్రజా జ్యోతి) :** తమిళనాడు రాజకీయాల్లో సంచలనాత్మక విజయాన్ని నమోదు చేస్తూ సినీ హీరో, టీవీకే పార్టీ అధినేత విజయ్ ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయడం పట్ల గ్రేటర్ హైదరాబాద్ అల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు, ప్రముఖ కార్మిక నాయకుడు కర్క నాగరాజు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విడుదల చేసిన ప్రకటనలో ఆయన విజయ్‌కు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. కర్క నాగరాజు మాట్లాడుతూ "అత్యంత తక్కువ సమయంలో రాజకీయ పార్టీని స్థాపించి, ప్రజల్లో విశ్వాసాన్ని సంపాదించి, ఇటీవల జరిగిన ఎన్నికల్లో అత్యధిక స్థానాలు సాధించి తమిళనాడు ముఖ్య మంత్రిగా ప్రమాణస్వీకారం చేయడం సాధారణ విషయం కాదు, ఇది ప్రజా విశ్వాసానికి నిదర్శనం. ప్రజల ఆశయాలను గెలుపుగా మార్చుకున్న నాయకుడిగా విజయ్ నిలిచిపోయారని, తెలుగు రాష్ట్రాల మహానటుడు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు తర్వాత పార్టీ స్థాపించి అతి తక్కువ కాలంలో ముఖ్యమంత్రి పదవిని చేపట్టిన రెండవ వ్యక్తిగా విజయ్ చరిత్రలో నిలిచిపోయారని ఆయన అన్నారు. సినీ రంగం నుంచి రాజకీయాల్లోకి అడుగుపెట్టి ప్రజల మద్దతుతో అత్యున్నత స్థానాన్ని అందుకోవడం గొప్ప విషయమని కొనియాడారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకునే నాయకత్వం విజయ్‌లో కనిపిస్తోందని, గెలుపు తర్వాత ఎదురైన అనేక రాజకీయ అవరోధాలు, ఒత్తిడులను ధైర్యంగా ఎదుర్కొని తన లక్ష్యాన్ని చేరుకోవడం ఆయన రాజకీయ సంకల్పబలానికి నిదర్శనమని కర్క నాగరాజు అభిప్రాయపడ్డారు. తమిళనాడు రాజకీయాల్లో విజయ్ ఒక సరికొత్త అధ్యాయాన్ని ప్రారంభించారని పేర్కొన్నారు. టీవీకే పార్టీకి మద్దతు తెలిపిన కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం, విసికె తదితర పార్టీలకు కూడా ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో విపక్ష ఐక్యత కీలకపాత్ర పోషించిందని అన్నారు. గత మూడు రోజులుగా తమిళ రాజకీయాల్లో ఉత్కంఠభరితంగా సాగిన పరిణామాలు చివరకు ప్రజాస్వామ్య విజయంతో ముగియడం ఆనందదాయకమని పేర్కొన్న కర్క నాగరాజు, "కొన్ని శక్తులు రాజ్యాంగ విలువలను పక్కనబెట్టి హడావుడి సృష్టించినప్పటికీ చివరకు భారత రాజ్యాంగమే గెలిచిందని వ్యాఖ్యానించారు. చివరగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం దేశ ప్రజాస్వామ్యానికి రక్షణ కవచమని, రాజ్యాంగ విలువలను కాపాడటం ప్రతి పౌరుడి బాధ్యత అని కర్క నాగరాజు పేర్కొన్నారు.

# ప్రజల్లోనే నాయకత్వానికి అసలైన గుర్తింపు

– టీపీసీసీ ఉపాధ్యక్షుడు బండి రమేష్



**కూకట్ పల్లి, మే 10 (ప్రజా జ్యోతి) :** నిరంతరం ప్రజల మధ్య ఉండి వారి కష్టసుఖాల్లో భాగస్వామ్యం అవుతూ, సమస్యల పరిష్కారం కోసం అంకితభావంతో పనిచేసే నాయకుడికే సమాజంలో గౌరవం, గుర్తింపు లభిస్తాయని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. ఆదివారం బేగంపేట డివిజన్ అధ్యక్షుడు రమేష్ ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని బండి రమేష్ స్థానిక నాయకులతో కలిసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అదే రోజు డివిజన్ అధ్యక్షుడు రమేష్ జన్మదినోత్సవం కావడంతో బండి రమేష్ ఆయనకు శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేసి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ పట్ల ఆయన చూపుతున్న నిబద్ధత, సేవాభావం ప్రశంసనీయమని కొనియాడారు. ఈ సందర్భంగా మాట్లాడిన బండి రమేష్, దేశ ప్రజలందరికీ సమాన హక్కులు, స్వేచ్ఛ, సామాజిక న్యాయం కల్పించేలా భారత రాజ్యాంగాన్ని రచించిన భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గొప్ప దార్శనికుడు అని కొనియాడారు. సమాజంలో వెనుకబడిన వర్గాలకు అండగా నిలిచిన అంబేద్కర్ ఆశయాలు ప్రతి ఒక్కరికీ ఆదర్శమని పేర్కొన్నారు. ఇటీవల దళితరత్న అవార్డులు అందుకున్న ప్రముఖులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్న నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీకి బలమని అన్నారు. సుదీర్ఘకాలంగా పార్టీని అంటిపెట్టుకుని ప్రజాసేవలో ముందుండే బేగంపేట డివిజన్ అధ్యక్షుడు రమేష్ సేవలు అభినందనీయమని బండి రమేష్ పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ప్రజలకు మరింత చేరువగా ఉండి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గాలి బాలాజీ, శ్రీనివాసరెడ్డి, కొప్పిశెట్టి దినేష్, గంధం రాజు, కరుణాకర్, సురేష్, పర్వేజ్, అలీ భాయ్, భరత్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మృత్యువులోను అవయవాలను దానం చేసిన వరలక్ష్మి



**కూకట్ పల్లి, మే 10 (ప్రజా జ్యోతి) :** బిడ్డలకు జన్మనిచ్చే అమ్మ మరణం లోను తన అవయవాలను దానం చేసి మరి కొంత మందికి పునర్జన్మను ప్రసాదించింది. అది మాతృ దినోత్సవం నాడు జరగడం మరో అద్భుతం. తెలంగాణ ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ (అవోపా) మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షుడు సాయి రాఘవేంద్ర కూకట్ పల్లి నివాసి. తన మాతృమూర్తి వరలక్ష్మి గత రెండు రోజుల క్రితం అకస్మాత్తుగా అనారోగ్యం బారిన పడ్డారు. కుటుంబ సభ్యులు ఆమెను యశోద ఆసుపత్రికి తరలించగా, వైద్యులు పలు చికిత్సలు నిర్వహించి బ్రెయిన్డెడ్ అయినట్లు నిర్ధారించారు. చికిత్సలు నిర్వహించినా ఫలితం ఉండదని వైద్యులు కుటుంబ సభ్యులకు వివరించారు. చివారిక్షణాల్లో వరలక్ష్మి అవయవాలను ఇతరులకు దానం చేస్తే మంచిదని సూచించారు. ఇదే విషయమై కుటుంబ సభ్యులందరూ చర్చించుకుని వరలక్ష్మి అవయవాలను దానం చేసేందుకు ముందుకు వచ్చారు. ఈ సందర్భంగా ఆదివారం మాతృ దినోత్సవం నాడు ఉదయం వైద్యులు ఆమె అవయవాలను సేకరించారు. అనంతరం యశోద ఆసుపత్రి సిబ్బంది ఆమె భౌతికకాయానికి పూలమాలలు వేసి మార్చ్ డ్రిల్ చేస్తూ ఘనంగా నివాళులర్పించారు.

**మృతురాలు వరలక్ష్మి అవయవాల దానంపై అవోపా ప్రశంసలు**

మృత్యువుతో పోరాడుతున్న వరలక్ష్మి తన అవయవాలను ఇతరులకు దానం చేసి మరణించడం పట్ల అవోపా నేతలు ప్రశంసలు కురిపించారు. కోట్లాది రూపాయల సంపాదన కాదు పోయేటప్పుడు తాను చేసే మంచి మాత్రమే చిరకాలం గుర్తుండేలా వరలక్ష్మి తన అవయవాలను దానం చేసి మరోసారి నిరూపించినట్లు అవోపా నేతలు కొనియాడారు. వరలక్ష్మి భౌతికంగా లేకపోయినా తన అవయవాలు జీవించి ఉంటాయన్నారు. అవోపా మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షుడు సాయి రాఘవేంద్ర కుటుంబ సభ్యులు తీసుకున్న నిర్ణయాన్ని పలువురు అభినందించారు. మృతురాలు నివాసానికి అవోపా నేతలు, ఆర్యవైశ్య సంఘం సభ్యులు, స్థానికులు పెద్ద ఎత్తున చేరుకొని వరలక్ష్మి భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించి అంత్యక్రియలో పాల్గొన్నారు.

## మోదీ సభకు తరలిన చేవెళ్ల భాజపా శ్రేణులు



**చేవెళ్ల, మే 10(ప్రజా జ్యోతి):** హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో ఆదివారం నిర్వహించిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బహిరంగ సభకు చేవెళ్ల నియోజకవర్గం నుంచి భారతీయ జనతా పార్టీ శ్రేణులు భారీగా తరలివెళ్లాయి. ఉదయం నుంచే ప్రత్యేక వాహనాల్లో కార్యకర్తలు, నాయకులు సభా ప్రాంగణానికి చేరుకుని ప్రధాని ప్రసంగాన్ని ఆసక్తిగా వీక్షించారు. చేవెళ్ల నుంచి బయలుదేరిన వాహనాలను పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు అనంత్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశ అభివృద్ధి, పేదల సంక్షేమం, యువతకు ఉపాధి అవకాశాల కల్పనలో ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వం దేశాన్ని ప్రపంచంలో అగ్రగామిగా నిలిపిందన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి పేద కుటుంబానికి చేరుతున్నాయని పేర్కొన్నారు.తెలంగాణ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, రాష్ట్రంలో భాజపాకు ప్రజాదరణ రోజురోజుకూ పెరుగుతోందని తెలిపారు. మోదీ సభ విజయవంతం కావడం పార్టీ కార్యకర్తల్లో కొత్త ఉత్సాహాన్ని నింపిందన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మోదీ నాయకత్వం దేశాన్ని గౌరవ స్థానంలో నిలబెట్టింది

- మండల బిజెపి అధ్యక్షుడు విజయ్ నాయక్
- మోదీ బహిరంగ సభకు భారీగా తరలిన బిజెపి శ్రేణులు
- బిజెపి ప్రభుత్వం ఏర్పాటు కావడం ఖాయం
- ఆకర్షణగా సభ ప్రాంగణానికి చేరుకున్న నాయకులు

**యాచారం, మే 10 (ప్రజాజ్యోతి):** పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్తూనే దేశం కోసం మోదీ - మోదీ కోసం ప్రజలు అనే నినాదంతో బిజెపిని మరింత బలోపేతం చేస్తామని బిజెపి నాయకులు అన్నారు. మండల బిజెపి అధ్యక్షులు జరుప్ల విజయ్ నాయక్ ఆధ్వర్యంలో మండల బిజెపి శ్రేణులు ఆదివారం సికింద్రాబాద్లో జరగనున్న ప్రధాని మోదీ బహిరంగ సభకు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. దాదాపు 500 మందికి పైగా కార్యకర్తలు, యువ నాయకులు, మహిళా కార్యకర్తలు, గ్రామస్థాయి బిజెపి నాయకులు స్వచ్ఛందంగా సభకు హాజరయ్యారు. భారీ కాన్వాయ్లతో, బిజెపి జెండాలు, నినాదాలతో నాయకులు కార్యకర్తలు సభ ప్రాంగణానికి చేరుకున్న తీరు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. దేశ అభివృద్ధి, పేదల సంక్షేమం, రైతుల అభ్యున్నతి, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో ప్రధాని మోదీ నాయకత్వం దేశాన్ని ప్రపంచస్థాయిలో గౌరవప్రద స్థానంలో నిలబెట్టిందన్నారు. ప్రజలు మార్పును కోరుకుంటున్నారని బిజెపి క్రమంగా ప్రజాదరణ పెరుగుతోందని చెప్పారు. రాబోయే రోజుల్లో బిజెపి ప్రభుత్వం ఏర్పాటు కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాగిని యాదయ్య, ఆంబోజి జగదీశ్ యాదవ్, సర్పంచులు రమాదేవి



మల్లారెడ్డి, ఆంబోజు రమేష్, నీలం ఝాన్సీ రమేష్ , తాంద్ర రవీందర్, పగడాల శ్రీశైలం, నడికుడి కృష్ణ, నాగరాజు తదితర పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## శ్రీ పెద్దమ్మ గుడి ఆలయం మొదటి వార్షికోత్సవ వేడుకల్లో కుటుంబ సమేతంగా పాల్గొన్న కొలుకుల జైహింద్



**కుత్బుల్లాపూర్ మే 10(ప్రజా జ్యోతి ):** జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలో భూదేవి హిల్స్ లో శ్రీ శ్రీ పెద్దమ్మ గుడి ఆలయము మొదటి వార్షికోత్సవ వేడుకల్లో కుటుంబ సమేతంగా పాల్గొన్న కొలుకుల జైహింద్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు అమ్మవారి కృప కటాక్షాలతో జగద్గిరిగుట్ట డివిజన్ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు ఈ కార్యక్రమంలో. పెద్దమ్మ గుడి వ్యవస్థాపకులు బాలకృష్ణ . నాయకులు. విట్టల్ ముదిరాజ్. రామకృష్ణ విష్ణువర్ధన్ శ్రీనివాస్. కేవీ రాజు.. కృష్ణ. శివకుమార్ తిరుపతిరావు దినేష్ సింగ్. కమిటీ సభ్యులు పాల్గొన్నారు

## అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ పట్టివేత



**కేశంపేట మే 10 (ప్రజా జ్యోతి):**జశ్రీ ఆదేశాల మేరకు శనివారం రాత్రి 7:30 గంటల ప్రాంతంలో పిసి శివకుమార్ రెడ్డి డ్రైవర్ శివుడు పెట్రోల్ లింగ్ నిర్వహిస్తుండగా మండల పరిధిలోని నిడద వెల్లి వాగు సమీపము నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ నెంబర్ టీ 07బయ8445 అనుమానం వచ్చి ట్రాక్టర్ ఆపి డ్రైవర్ ను విచారించగా డబ్బులు నిమిత్తం ఇసుకను ఏ అనుమతి లేకుండా తరలిస్తున్నట్లు తెలిపారు ఓనర్ పేరు మెగావత్ మల్లేష్ వృత్తి వ్యవసాయం సామి రావు తండా నిడద వెల్లి గ్రామానికి చెందినట్లుగా తెలిపారు ఇసుక తరలింపుకు ఏ అనుమతులు లేకుండా తరలిస్తున్న డ్రైవర్ను అదుపులోకి తీసుకొని ఇసుక లోడుతో ఉన్న ట్రాక్టర్ను పోలీస్ స్టేషన్కు తరలించినట్లుగా తెలిపారు ఈ విషయమై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు

## మోదీ సభలో డా.వైభవ్ రెడ్డి, వ్యూహారెడ్డి సందడి



**చేవెళ్ల మే10(ప్రజా జ్యోతి):** హైదరాబాద్ నగరంలోని పరేడ్ గ్రౌండ్స్లో ఆదివారం జరిగిన జనాగ్రహ బహిరంగ సభకు భారత ప్రధాని నరేంద్ర మోదీ హాజరైన సందర్భంగా రంగారెడ్డి జిల్లా బీజేపీ యువ నాయకులు డాక్టర్ మల్గారి వైభవ్ రెడ్డి, డాక్టర్ వ్యూహారెడ్డి పాల్గొన్నారు. సభా ప్రాంగణంలో కార్యకర్తలతో కలిసి “జై భారత్.. జై మోదీ” అంటూ నినాదాలు చేస్తూ ఉత్సాహంగా కనిపించారు. ప్రధాని మోదీ ప్రసంగాన్ని ఆసక్తిగా వీక్షించిన వారు, కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

## సెంట్రింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డికి అసోసియేషన్ వినతి



**అల్వాల్, మే 10: (ప్రజా జ్యోతి):** భవన నిర్మాణ సెంట్రింగ్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గ్రేటర్ హైదరాబాద్ సెంట్రింగ్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ సభ్యులు మల్కాజ్గిరి ఎమ్మెల్యే శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డిని ఆయన క్యాంపు కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఈ నెల 16 నుంచి చేపట్టనున్న సెంట్రింగ్ పని బంద్కు సంబంధించిన వాల్ పోస్టర్ను ఎమ్మెల్యే చేతుల మీదుగా ఆవిష్కరించారు. కార్మికులకు కార్మిక శాఖ ద్వారా శాశ్వత గుర్తింపు కార్డులు జారీ చేయాలని, 55 ఏళ్లు దాటిన వారికి నెలకు రూ.3 వేల పెన్షన్ కల్పించాలని, ఈఎస్ఐ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య సదుపాయాలు అందించాలని ప్రతినిధులు కోరారు. ప్రమాదవశాత్తు మరణించిన కార్మికులకు రూ.20 లక్షల పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. సెంట్రింగ్ మెటీరియల్ దొంగతనాలపై వెంటనే కేసులు నమోదు చేసి దర్యాప్తు చేపట్టాలని, స్క్రాప్ దుకాణాల్లో అక్రమ కొనుగోళ్లపై చర్యలు తీసుకోవాలని కోరారు. జీహెచ్ఎంసీ కూల్చివేతల సమయంలో ముందుగా సెంట్రింగ్ మెటీరియల్ తొలగించుకునే అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

ఫ్యూచర్ సిటీలో సంఘానికి రెండు ఎకరాల స్థలం కేటాయించాలని, నిరుద్యోగ యువతకు శిక్షణతో పాటు బ్యాంకు రుణాలు అందించాలని కోరారు. సమస్యలను ఎమ్మెల్యే శ్రద్ధగా విని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.

## మదర్స్ డే వేడుకలు ఘనంగా... మల్కాజ్గిరిలో మహిళలకు చీరల పంపిణీ

- ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి హాజరు --

తల్లుల పాత్ర అమూల్యమని అభిప్రాయం



**అల్వాల్, మే 10(ప్రజా జ్యోతి):** మదర్స్ డే సందర్భంగా మల్కాజ్గిరి నియోజకవర్గంలో ప్రత్యేక కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. డివిజన్ పరిధిలోని హనుమాన్ టెక్డి వద్ద జరిగిన ఈ వేడుకలకు మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని శ్రీ శంకర శశాంక చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ రజిని



శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.

ఈ సందర్భంగా మాట్లాడిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి తల్లి గొప్పదనాన్ని వివరించారు. సమాజ నిర్మాణంలో తల్లుల పాత్ర ఎంతో కీలకమైందని, వారి ప్రేమ, త్యాగం, సహనం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని పేర్కొన్నారు. ప్రతి వ్యక్తి తమ తల్లిని గౌరవిస్తూ, ప్రేమాభిమానాలతో చూసుకోవాలని ఆయన సూచించారు.

అనంతరం మదర్స్ డేను పురస్కరించుకుని మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొని సంతోషం వ్యక్తం చేశారు. స్థానికులు కూడా భారీగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

ఈ వేడుకల్లో బీఆర్ఎస్ నాయకులు మేకల రాము యాదవ్, డోలి రమేష్, డిల్లీ పరమేష్, శరణ్ గిరి, హేమంత్ పటేల్, సాయి గౌడ్ సురేష్, వెంకటేష్, నర్సింగ్ రావు, జావేద్ అతిక్ పాషా పాల్గొన్నారు. అలాగే స్థానికులు శ్రీనివాస్ రావు, స్వరూప, హరిత తదితరులు హాజరై కార్యక్రమానికి మద్దతు తెలిపారు.

మొత్తంగా మదర్స్ డే సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమం స్నేహపూర్వక వాతావరణంలో, ఆనందోత్సాహాలతో సాగి, తల్లుల పట్ల గౌరవాన్ని ప్రతిబింబించింది.

## మోడీ సభలో పారిశుద్ధ కార్మికులకు నిరాశ

.టిఫిన్ బాక్స్ తీసుకెళ్లనివ్వలేదని కార్మికుల ఆవేదన

. పోలీసుల ఓవరాక్షన్



**బోయిన్ పల్లి,మే 10.(ప్రజాజ్యోతి):** సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్లో ప్రధాని నరేంద్ర మోడీ సభ ముగిసిన అనంతరం విధులు నిర్వహించిన పారిశుద్ధ కార్మికులు నిరాశతో వెనుదిరిగిన ఘటన చోటుచేసుకుంది. సభ ప్రాంగణంలో శుభ్రత పనులు పూర్తి చేసిన కార్మికులు తమతో తీసుకువచ్చిన టిఫిన్ బాక్స్లను తీసుకెళ్లేందుకు ప్రయత్నించగా పోలీసులు అనుమతించలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.రోజంతా కష్టపడి విధులు నిర్వహించిన తమను కనీసం గౌరవంతో చూడలేదని కార్మికులు వాపోయారు. పని చేయించుకొని చివరికి మా టిఫిన్ బాక్స్ కూడా తీసుకెళ్లనివ్వలేదు అంటూ అసంతృప్తి వ్యక్తం చేశారు. దీంతో కొంతసేపు అక్కడే చర్చలు జరిగాయి. అనంతరం నిరాశతో కార్మికులు వెనుదిరిగారు.ఈ ఘటన అక్కడున్న వారిలో చర్చనీయాంశంగా మారింది. ప్రజా కార్యక్రమాల్లో సేవలందిస్తున్న పారిశుద్ధ కార్మికుల పట్ల మరింత మానవీయ దృక్పథంతో వ్యవహరించాలని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## అనంత సాహిత్య సంస్కృతి విశ్వవ్యాప్తం కావాలి

-- ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్





**చేవెళ్ల, మే 10 (ప్రజా జ్యోతి):** సాహిత్యం, కళలు సమాజానికి మార్గదర్శకాలని, అనంత సాహిత్య సంస్కృతి విశ్వవ్యాప్తం కావాలని ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ అన్నారు. చేవెళ్ల నియోజకవర్గం శంకర్పల్లిలోని శ్రీ చైతన్య పాఠశాలలో ఆదివారం నిర్వహించిన అనంత సాహిత్య సాంస్కృతిక వేదిక మూడో వార్షికోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తుల్జారాం సింగ్ ఠాకూర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో డా. తూర్పు మల్లారెడ్డి విశిష్ట అతిథిగా, బి.పి. నర్సింహులు గుప్తా గౌరవ అతిథిగా పాల్గొన్నారు. అనంత అధ్యక్షులు టి. ఆశీర్వాదం, ఉపాధ్యక్షులు వడిచర్ల సత్యం, కోటం చంద్రశేఖర్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా దేశపతి శ్రీనివాస్ మాట్లాడుతూ.. కవి సమాజానికి దిక్సూచిలా ఉండాలని పేర్కొన్నారు. కాళోజీ నారాయణరావు, సురవరం ప్రతాపరెడ్డి వంటి మహనీయుల సాహిత్య సేవలను గుర్తు చేశారు. భారతీయ సంస్కృతిలో విశ్వశ్రేయస్సును కోరుకునే విలువలు నిండి ఉన్నాయని తెలిపారు. కార్యక్రమంలో సాహిత్య, కళారంగాల్లో విశిష్ట సేవలందించిన పలువురికి పురస్కారాలు ప్రదానం చేశారు. అనంత తృతీయ వార్షిక సంచికతో పాటు భావజలధి, శివ కౌముది, శ్రీరామ దర్శనం పుస్తకాలను ఆవిష్కరించారు. రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చిన కవులు, పండితులు, సాహిత్యాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వడ్డెర ఓబన్న విగ్రహానికి పూలమాల వేసిన ఎత్తారి భీమ్ రాజ్



**అబ్దుల్లాపూర్ మెట్టు మే 10 (ప్రజా జ్యోతి):** రాష్ట్ర బీసీ సంఘం కార్యదర్శి ఎత్తారి బీమ్ రాజ్ ఆధ్వర్యంలో హయత్ నగర్ లోని మండల పరిషత్ కార్యాలయం విజయవాడ జాతీయ రహదారి పక్కన స్వాతంత్ర్య సమరయోధులు,రేనాటి వడ్డెరి ఓబన్న విగ్రహం ఏర్పాటుచేసి ఏడు వారాలు పూర్తి అయిన సందర్భంగా రాష్ట్ర బీసీ సంఘం కార్యదర్శి ఎత్తారి బీమ్ రాజ్, అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పారందస్వామి, రేణుక ఎల్లమ్మ ఆలయం అధ్యక్షుడు సతీష్ తో కలసి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఎత్తారి బీమ్ రాజ్ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరంలో చురుకుగా పాల్గొని బ్రిటిష్ పాలకుల దాస్య శృంగాల నుండి భరతమాతకు విముక్తి కలిగించేందుకు ఆయన చేసిన పోరాటం గొప్పదన్నారు. నేటి యువత ఆయనను ఆదర్శంగా తీసుకొని ఆయన అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు.

## గుర్తు తెలియని బాలుడిని వసతి గృహంలో చేర్చిన హయత్ నగర్ పోలీసులు



**అబ్దుల్లాపూర్ మెట్టు మే 10 (ప్రజాజ్యోతి):** హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ బాలుడు సంచరిస్తూ హయత్నగర్ పోలీసుల దృష్టిలో పడ్డాడు. బాలుడు యొక్క వివరాలను అడిగేందుకు ప్రయత్నించగా తల్లిదండ్రుల వివరాలు గాని, ఇంటి చిరునామా గాని చెప్పే పరిస్థితిలో లేడు. బాలుడు యొక్క భద్రత సంరక్షణ నిమిత్తం హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ పి. నాగరాజు గౌడ్ ఆ బాలుడిని హైదరాబాదులోని సైదాబాద్ బాలల వసతి గృహానికి తరలించడం జరిగింది. బాలుడికి సంబంధించిన వివరాలు ఎవరికైనా తెలిస్తే హయత్ నగర్ పోలీసులకు సమాచారం అందించాలని ఇన్స్పెక్టర్ నాగరాజు గౌడ్ తెలిపారు.

## పాకిస్తాన్లో ఆత్మాహుతి దాడి



పాకిస్తాన్లో భారీ ఆత్మాహుతి దాడి జరిగింది. బన్ను ప్రాంతంలోని ఒక పోలీస్ చెక్పోస్టు వద్ద శనివారం రాత్రి జరిగిన ఆత్మాహుతి దాడిలో 15 మంది పోలీసులకు మరణించారు. మరో ముగ్గురికిపైగా గాయపడ్డారు. అంతర్జాతీయ మీడియా కథనం ప్రకారం.. బన్ను ప్రాంతంలోని ఫతే ఖేల్ పోలీస్ చెక్పోస్టు వద్దకు పేలుడు పదార్థాలతో కూడిన ఒక వాహనం శనివారం రాత్రి దూసుకొచ్చింది. ఆ వెంటనే పేలుడు జరిగింది. ఈ ఘటనలో అక్కడ విధులు నిర్వహిస్తున్న 15 మంది పోలీసులు మరణించారు. వాహనంలో పేలుడు పదార్థాలు భారీగా ఉండటంతో ప్రమాద తీవ్రత ఎక్కువగా ఉంది. చాలా మంది పోలీసులు చాలా దూరం ఎగిరిపడ్డారు. కొందరు పోలీసులు శిథిలాల కింద చిక్కుకుపోయారు. ఘటన సమాచారం అందుకున్న పోలీసులు, సహాయక బృందాలు ఘటనా స్థలానికి చేరుకున్నాయి. సహాయక చర్యలు చేపట్టాయి. శిథిలాల కింద చిక్కుకుపోయిన వారి మృతదేహాల్ని బయటకు తీశారు. ఈ ఘటనతో అక్కడి నిర్మాణం పూర్తిగా కూలిపోయింది. గాయపడ్డ వారిని స్థానిక ఆస్పత్రులకు తరలించారు. రాత్రంతా సహాయక చర్యలు చేపట్టినట్లు స్థానిక డీఐజీ సజ్జాద్ ఖాన్ తెలిపారు. బాధితులకు మెరుగైన వైద్యం అందిస్తున్నట్లు తెలిపారు. ఆత్మాహుతి దాడిలో పేలుడు తీవ్రత ఎక్కువగా ఉండటంతో చుట్టుపక్కల చాలా దూరం వరకు నివాసాలు, ఇతర బిల్డింగులు కూడా ధ్వంసమైనట్లు పోలీసులు తెలిపారు. కొన్ని చోట్ల పేలుడు తీవ్రతకు ఇంటి పైకప్పులు కూడా కూలిపోయినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. సహాయక చర్యలు చేపడుతుండగా, ఉగ్రవాదులు మళ్లీ దాడి చేసే అవకాశం ఉందన్న భయంతో సహాయక చర్యలకు ఆటంకం ఏర్పడినట్లు పోలీసులు తెలిపారు. ఈ నేపథ్యంలో భారీ స్థాయిలో పోలీసుల్ని మోహరించినట్లు చెప్పారు. ఈ ఘటనను స్థానిక నేతలు ఖండించారు.

## బండి భగీరథ్‌పై పోక్సో కేసు పెట్టలేదు.. బాల్క సుమన్ కీలక వ్యాఖ్యలు



కేంద్ర మంత్రి బండి సంజయ్ కొడుకు భగీరథ్‌పై పోక్సోకేసు నమోదు చేయలేదని చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ తెలిపారు. బాధిత మైనర్ బాలిక కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కేసుపై సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ ఎందుకు స్పందించడం లేదని నిలదీశారు. మంచిర్యాల జిల్లా క్యాతనపల్లి మున్సిపల్ చైర్మన్ ఎన్నిక సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసుల విషయంలో రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఇవాళ బాల్క సుమన్ హాజరయ్యారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ పాలనపై విమర్శలు గుప్పించారు. చెన్నూరు నియోజకవర్గంలో వడ్లుకొనే పరిస్థితి లేదని బాల్క సుమన్ అన్నారు. మంత్రి వివేక్‌కు కలెక్టర్ గుమాస్తా లాగా పనిచేస్తున్నారని విమర్శించారు. మంత్రి వివేక్ రైతులను పట్టించుకోవడం లేదని ఆరోపించారు. అకాల వర్షాల కారణంగా ప్రమాదవశాత్తూ లక్సెట్టిపేటలో నలుగురు రైతులు చనిపోతే ఎందుకు పరామర్శించలేదని మండిపడ్డారు.

## గీత కార్మికులకు సబ్సిడీతో జీవన ఆధారం కల్పించాలి : మాజీ మంత్రి జీవన్ రెడ్డి



**సారంగపూర్ :** ప్రమాదకరమైన వృత్తిలో ఉన్న గీత కార్మికులకు ప్రభుత్వం సబ్సిడీ సౌకర్యాలు ఇచ్చి జీవన ఆధారం కల్పించాలని మాజీ మంత్రి జీవన్ రెడ్డి కోరారు. జగిత్యాల జిల్లా సారంగపూర్ మండలం లచ్చక్క పేట గ్రామంలో రేణుక ఎల్లమ్మ తల్లి ప్రాణ ప్రతిష్ట, పట్నాల మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఎల్లమ్మ తల్లి ఆశీర్వచనాలు ,దీవెనలు గీత కార్మికుల పైన ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు.అన్నింటి కన్నా ప్రమాదకరమైన వృత్తి గౌడ సోదరుల గీత వృత్తి అని,గీత కార్మికులకు ఈత వనానికి 50 శాతం సబ్సిడీ ప్రభుత్వం కల్పించాలని డిమాండ్ చేశారు. గ్రామాల్లో బెల్ట్ షాపులతో గౌడ సోదరుల వృత్తికి ప్రమాదం ఏర్పడిందని అన్నారు. ప్రభుత్వం బెల్ట్ షాపులను నిషేధిస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా బెల్ట్ షాపులను ఎత్తివేయాలని కోరారు.

## దళిత యువకుని దారుణ హత్య.. గాడిదల గండి సమీపంలో కుళ్లిన మృతదేహం లభ్యం

**మంథని :** రామగిరి మండలం సింగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన జూల వంశీ అనే దళిత యువకుడు దారుణ హత్యకు గురయ్యాడు. మంథని మండలం గాడిదల గండి సమీపంలో కుళ్ళిన స్థితిలో ఆయన మృతదేహం ఆదివారం ఉదయం లభ్యమైంది. ఏప్రిల్ 30న వంశీ కనబడకుండా పోవడంతో మూడు నాలుగు రోజుల తర్వాత అతని కుటుంబ సభ్యులు గోదావరిఖని టూ టౌన్ పోలీస్ స్టేషన్లో మిస్సింగ్ కేసు నమోదు చేశారు. మృతుడి కాల్ డేటా ఆధారంగా హైదరాబాద్ కు సంబంధించిన ఒక యువతి ని కలవడానికి వెళ్ళినట్లు గుర్తించిన పోలీసులు ఆ యువతిని అతని భర్తను తీసుకొచ్చి విచారణ చేయడంతో అసలు విషయం వెలుగులోకి వచ్చినట్లు సమాచారం.



**లవ్ ఎఫైరే హత్యకు కారణమా?**

సింగిరెడ్డిపల్లికి చెందిన వంశీ అదే గ్రామానికి చెందిన ఒక యువతి తో ప్రేమ వ్యవహారం నడిపాడు. తర్వాత క్రమంలో ఆమె వేరొకరిని ప్రేమ వివాహం చేసుకోవడంతో ఇద్దరి మధ్య బ్రేకప్ అయినట్లు తెలిసింది. కాగా ఇటీవల గ్రామ దేవతల కొలుపు సందర్భంగా తిరిగి గ్రామానికి వచ్చిన యువతితో మళ్లీ అతను చనువుగా వ్యవహరించడంతో ఇద్దరి మధ్య ఫోన్ సంభాషణలు మొదలయ్యాయి. ఇది తెలిసిన ఆ యువతి భర్త చాకచక్యంగా ఆ యువతి తోటే అతన్ని ఏప్రిల్ 30న హైదరాబాద్కు పిలిపించి హత్య చేసి అతని శవాన్ని మంథని సమీపంలోని గాడిదల గండిలో వేసినట్లు పోలీసుల ముందు ఒప్పుకోవడంతో వంశీ మృతదేహం కుళ్ళిన స్థితిలో లభ్యమైనట్లు సమాచారం. హత్య జరిగి సుమారు పది రోజులు కావడంతో అతని మృతదేహం పూర్తిగా కుళ్లిన స్థితిలో లభ్యమైంది.

## సెల్‌ఫోన్ చూడొద్దన్నందుకు ఇంటర్ విద్యార్థి ఆత్మహత్య



**హైదరాబాద్ :** సెల్‌ఫోన్‌ను తరచూ చూడొద్దన్నందుకు ఓ విద్యార్థి బలవన్మరణానికి పాల్పడ్డాడు. ఈ విషాదకర సంఘన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేటలో చోటు చేసుకుంది. ఎస్ఐ అఖిల తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. అశ్వరావుపేటకు చెందిన సంకుల పవన్ కుమార్ హైదరాబాద్‌లోని ప్రైవేట్ కాలేజీలో ఇంటర్ చదువుతున్నాడు. వేసవి సెలవులకు ఇంటికి వచ్చిన పవన్ అదే పనిగా సెల్ చూడొద్దని ఈనెల 7న తండ్రి రాజు మందలించడంతో మనస్థాపం చెందిన పవన్ గడ్డి మందు తాగాడు. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే హాస్పిటల్‌కు తరలించారు. చికిత్స పొందుతూ పవన్ మృతి చెందాడు. తండ్రి రాజు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

# అప్పుల భారం భరించలేక వ్యాపారి ఆత్మహత్య... అల్వాల్‌లో విషాదం

### కేసినో వ్యసనం కారణమా? కుటుంబ సభ్యుల వేదన -- పోలీసులు కేసు నమోదు

**అల్వాల్, మే 10(ప్రజా జ్యోతి):** అల్వాల్ పరిధిలోని జొన్నబండలో విషాద ఘటన చోటుచేసుకుంది. అప్పుల భారం భరించలేక ఓ వ్యాపారి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. ఈ ఘటన సాన్వి ప్రైడ్ హోమ్స్‌లోని విల్లా నం. 98లో వెలుగుచూసింది. పోలీసుల వివరాల ప్రకారం, ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. ఫిర్యాదుదారు తెరాల సూర్య తేజ (27), తన తల్లిదండ్రులతో కలిసి సాన్వి ప్రైడ్ హోమ్స్‌లో నివసిస్తున్నాడు. కుటుంబానికి సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలంలోని కొడకండ్ల గ్రామంలో పౌల్ట్రీ ఫారం ఉండడంతో, గత నాలుగు నెలలుగా అక్కడే నివసిస్తూ వ్యాపారాన్ని చూసుకుంటున్నారు. మే 9వ తేదీ రాత్రి సుమారు 11:30 గంటల సమయంలో ఫిర్యాదుదారుడి తండ్రి తెరాల శ్రీనివాస్ (54) తన హ్యుందాయ్ వెన్యూ కారు (నంబర్ టీజీ 36 జీ 2000)లో ఇంటికి వెళ్తున్నానని చెప్పి బయలుదేరారు. కాగా, గత కొంతకాలంగా ఆయన కేసినో గేమ్స్‌కు అలవాటు పడి దాదాపు రూ. 50 లక్షల వరకు నష్టపోయినట్లు సమాచారం. కుటుంబ సభ్యులు పలుమార్లు సూచించినప్పటికీ ఆ అలవాటు మానలేకపోయారు. అప్పులు తీర్చలేకపోవడంతో మరిన్ని అప్పులు తీసుకున్నట్లు తెలుస్తోంది. మే 10వ తేదీ ఉదయం 6:37 గంటల సమయంలో శ్రీనివాస్ తన కుమారుడికి ఫోన్ చేసి అప్పుల భారం ఎక్కువైందని, వాటిని నిర్వహించలేకపోతున్నానని, ఇకపై మారుతానని



తెలిపారు. మూడు రోజుల క్రితమే కూడా ఇదే విధంగా ఆందోళన వ్యక్తం చేసి ప్రాణాలు తీసుకుంటానని చెప్పినట్లు కుటుంబ సభ్యులు వెల్లడించారు.

ఈ నేపథ్యంలో ప్రమాదం ఉందని భావించిన ఫిర్యాదుదారు తన తల్లితో కలిసి వెంటనే అల్వాల్‌లోని ఇంటికి చేరుకున్నారు. పలుమార్లు ఫోన్ చేసినా స్పందన లేకపోవడంతో స్పేర్ కీతో ఇంటి తలుపు తీసి లోపలికి వెళ్లారు. మొదటి అంతస్తులోని బెడ్‌రూమ్‌లో సీలింగ్ ఫ్యాన్‌కు తెలుపు రంగు గల గమ్ఛాతో ఉరివేసుకుని ఉన్నట్లు గమనించారు. తక్షణమే కత్తితో గమ్ఛాను కోసి క్రిందకు దించారు. అనంతరం 108 అంబులెన్స్ సిబ్బందికి సమాచారం అందించారు. అక్కడికి చేరుకున్న వైద్య సిబ్బంది పరిశీలించి అప్పటికే మరణించినట్లు నిర్ధారించారు. కేసినో వ్యసనం, అప్పుల భారం కారణంగా మానసికంగా కుంగిపోయి శ్రీనివాస్ ఈ దారుణ నిర్ణయం తీసుకున్నట్లు కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. ఈ ఘటనపై ఎవరిపైనా అనుమానం లేదని వారు పోలీసులకు తెలిపారు. ఈ మేరకు ఫిర్యాదు అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ కేసును ఎఎస్ఐ కె. తుల్జారాం పర్యవేక్షిస్తున్నారు.

ఈ ఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. కుటుంబ సభ్యులు, బంధువులు శోకసంద్రంలో మునిగిపోయారు.

# తెలంగాణలో మార్పు ఖాయం

### .బీజేపీ అధికారంలోకి వస్తుంది: ప్రధాని మోదీ

**బోయిన్ పల్లి,మే10.(ప్రజా జ్యోతి):** సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో బీజేపీ భారీ బహిరంగ సభ సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన బీజేపీ భారీ బహిరంగ సభలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పాల్గొని తెలంగాణ రాజకీయాల్లో మార్పు అనివార్యమని పేర్కొన్నారు. అబ్‌కీ బార్ తెలంగాణాలో కూడా బీజేపీ ప్రభుత్వం అనే నినాదం ఇప్పుడు ప్రజల సంకల్పంగా మారిందని అన్నారు.కాంగ్రెస్, బీఆర్ఎస్ కుటుంబ, అవినీతి రాజకీయాలతో తెలంగాణ ప్రజలు విసిగిపోయారని ప్రధాని మోదీ విమర్శించారు. రాష్ట్ర ప్రజలు అభివృద్ధి, సుపరిపాలన కోరుకుంటున్నారని, దేశవ్యాప్తంగా బీజేపీపై ప్రజల్లో విశ్వాసం మరింత పెరుగుతోందని తెలిపారు. రానున్న రోజుల్లో తెలంగాణలో కూడా బీజేపీ ఘన విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.తెలంగాణ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం పూర్తి కట్టుబాటుతో పనిచేస్తోందని ప్రధాని పేర్కొన్నారు.



జహీరాబాద్ ఇండస్ట్రియల్ కారిడార్, వరంగల్ పీ.ఎం మిత్ర టెక్స్‌టైల్ పార్క్ వంటి ప్రాజెక్టులు లక్షలాది యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తాయని తెలిపారు. రైతుల సంక్షేమం కోసం పత్తి ఉత్పత్తి పెంపు, ఎరువుల సబ్సిడీలపై కేంద్రం ప్రత్యేక దృష్టి పెట్టిందని వెల్లడించారు.దేశ



ప్రయోజనాల కోసం స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించాలని, పెట్రోల్, డీజిల్ వినియోగాన్ని తగ్గించాలని ప్రధాని పిలుపునిచ్చారు. సహజ వ్యవసాయం వైపు రైతులు అడుగులు వేయాలని సూచించారు. సభకు భారీగా తరలివచ్చిన తెలంగాణ ప్రజలకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# జలం లేని భూపాలపల్లి జిల్లా ఆస్పత్రి

**జయశంకర్ భూపాలపల్లి :** సమైక్య పాలన సంకెళ్లు తెంచుకుని ఆవిర్భవించిన తెలంగాణ రాష్ట్రంలో నాటి సీఎం గా కేసీఆర్ వైద్యం, విద్య, నీటి వనరులపై ప్రత్యేక దృష్టి సారించారు. కేసీఆర్ సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం భూపాలపల్లిలోని కేటీపీపీలో ఏర్పాటు చేసిన సభలో 100 పడకల ఆస్పత్రిని మంజూరు చేశారు. పక్కనే ఉన్న మహారాష్ట్ర ప్రజలకు సైతం సేవలందించేలా నిర్మాణం చేశారు. జిల్లా కేంద్రంలో దవాఖానతో పాటు టీ డయాగ్నొస్టిక్స్‌ను సైతం అందుబాటులోకి తీసుకురాగా ప్రైవేట్ హాస్పిటల్స్‌కు దీటుగా వైద్య సేవలందాయి.తెలంగాణ వార్తలు ప్రస్తుతం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ రెండున్నరేళ్ల పాలనలో మళ్లీ సీన్ రివర్స్ అయింది. ఉన్నతాధికారుల పర్యవేక్షణ కొరవడింది. కనీసం ఆస్పత్రిలో తాగునీరు దొరకని పరిస్థితి దాపురించింది. మరుగుదొడ్ల కోసం మున్సిపాలిటీ వాటర్ ట్యాంకర్ల ద్వారా నిత్యం నీరు సరఫరా అవుతున్నదంటే పరిస్థితి ఎంత దయనీయంగా ఉందో అవగతమవుతుంది. వేసవి సమీపిస్తే తాగునీటి ఎద్దడి ప్రారంభమవుతుందని తెలిసినా అధికార యంత్రాంగం, ప్రభుత్వం ఎలాంటి యాక్షన్ ప్లాన్ రూపొందించలేదు. ఇంత పెద్ద ఆస్పత్రిలో నీళ్లు దొరకక రోగులు, అటెండెంట్లు తీవ్ర ఇబ్బందులు పడుతూ ప్రభుత్వ పనితీరును ఎండగడుతున్నారు.

**ముందుచూపు లేని సర్కారు**

భూపాలపల్లిలోని మంజూర్‌నగర్‌లో ఏర్పాటు చేసిన జిల్లా ప్రధాన వైద్యశాలలో కేసీఆర్ ముందు చూపుతో అన్ని రకాల



వైద్య సేవలు అందుబాటులోకి వచ్చాయి. నిత్యం సుమారు 700 వరకు ఓపీ నమోదవుతున్నది. నెలకు సుమారు 100 నుంచి 150 డెలివరీలు, ఇతర జనరల్ సర్జరీలు జరుగుతున్నాయి. ఇంత పెద్ద ఆస్పత్రిని నీటి సమస్య పట్టి పీడిస్తున్నది. దవాఖానకు వచ్చే ఔట్ పేషెంట్లు, అడ్మిట్ అయిన వారు, అటెండెంట్లు గొంతు తడుపుకోవడానికి నీళ్ల బాటిల్‌లు కొనుక్కోవాల్సిందే. హాస్పిటల్‌లో ఎక్కడ చూసినా వాటర్ బాటిల్‌లే దర్శనమిస్తాయి. గతంలో ఇక్కడ అన్నదానం చేసిన స్వచ్ఛంద సంస్థలు నీటి సమస్యతో నిలిపివేశాయి. ఇదిలా ఉండగా ఆస్పత్రిలో ఏ మరుగుదొడ్డి చూసినా నీళ్లు లేక కంపుకొడుతున్నాయి. మున్సిపల్ వాటర్ ట్యాంకర్లతో నీళ్లు తెప్పించి తాత్కాలికంగా శుభ్రం చేయించినా ఫలితం లేదు. మరుగుదొడ్లకు వెళ్లలేకపోతున్నట్లు రోగులు వాపోతున్నారు. పేషెంట్లు సైతం బహిర్భూమికి వాటర్ బాటిల్‌లు పట్టుకుని బయటకు వెళ్లాల్సిన పరిస్థితి వస్తుందంటే ప్రజా పాలన ఎలా ఉందో అవగతమవుతుంది. వేసవి వస్తే నీటికి ఇబ్బంది ఉంటుందని తెలిసీ అధికారులు, ప్రజాప్రతినిధులు అందుకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందించడంలో విఫలమయ్యారని, హాస్పిటల్ ఆవరణలో అమృత్ 2.0 పథకం కింద నిర్మిస్తున్న ట్యాంకును ముందు చూపుతో త్వరితగతిన పూర్తి చేయిస్తే ఈ పరిస్థితి వచ్చేది కాదని పలువురు వైద్యులు చెబుతున్నారు.

## నర్సాపూర్‌లో ఘోర రోడ్డు ప్రమాదం.. ఇద్దరు మృతి

**నర్సాపూర్ :** మెదక్ జిల్లా నర్సాపూర్ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి చెందారు. ఆదివారం మధ్యాహ్నం ఆనంద్ గార్డెన్ సమీపంలో రెండు ద్విచక్రవాహనాలను ఆటో ఢీకొనగా ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతిచెందగా



మరికొందరు తీవ్రంగా గాయపడ్డారు. నర్సాపూర్ సమీపంలోని ఫంక్షన్ హాల్ లో ఫంక్షన్‌కు హాజరయ్యే క్రమంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో కౌడిపల్లి మండలం వెంకటరావుపేట గ్రామానికి చెందిన దిలీప్, మనోహర్ అనే ఇద్దరు యువకులు మృతి చెందారు. శుభకార్యానికి వెళుతుండగా ఈ దుర్ఘటన జరగడం పట్ల కుటుంబ సభ్యులు తీవ్ర శోకసముద్రంలో మునిగిపోయారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని



మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వివరించారు.

## బిజినెస్

### సీబీ 1000 హార్నెట్ ఎస్‌పీ బైకుల రీకాల్



**న్యూఢిల్లీ :** హోండా మోటర్‌సైకిల్ అండ్ స్కూటర్ ఇండియాకు చెందిన సీబీ 1000 హార్నెట్ ఎస్‌పీ మోటర్‌సైకిళ్లను రీకాల్ చేస్తున్నట్టు ప్రకటించింది. చమురు పైపునకు సంబంధించి రెండు రకాల టెక్నికల్ సమస్యలు తలెత్తడంతో ఈ నిర్ణయం తీసుకున్నది. సెప్టెంబర్ 30, 2024 నుంచి ఆగస్టు 22, 2025లోపు తయారైన ఈ మోటర్‌సైకిళ్లలో రెండు సాంకేతిక సమస్యలు గుర్తించినట్టు, దీంట్లో ఇంధన సరఫరా గొట్టం అమరికకు సంబంధించనదని, నిర్దిష్ట పరిస్థితుల్లో ఆ పైపు సరిగ్గా బిగించబడి ఉండేలా నిర్ధారించుకోవడానికి తనిఖీ అవసరమని గుర్తించి వెంటనే ఈ బైకులను వెనక్కి పిలిపించినట్టు తెలిపింది.

### సింగరేణి భవిష్యత్తుకు 9 కొత్త గనులు

**ఈ ఏడాది మూడు, వచ్చే ఏడాది రెండు గనుల ప్రారంభం**

**సమీక్షించిన సింగరేణి సీఎండీ బుద్ధ ప్రకాశ్ జ్యోతి**




**హైదరాబాద్ :** బొగ్గు ఉత్పత్తిలో అగ్రగామి సంస్థల్లో ఒకటైన సింగరేణి ఉజ్వల భవిష్యత్తు కోసం మరో 9 గనులను ప్రారంభించనుంది. ఈ ఏడాది మూడు, వచ్చే ఏడాది రెండు కొత్త గనులతోపాటు పాత గనుల సామర్థ్యాన్ని భారీగా పెంచుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ తొమ్మిది కొత్త ప్రాజెక్ట్‌లు చేపట్టేందుకు సంస్థ కేంద్ర బొగ్గు, అటవీ, పర్యావరణ శాఖల అనుమతికి ప్రతిపాదనలు సమర్పించింది.తెలంగాణ వార్తలు ఇప్పటికే కొత్తగూడెంలో వీకే కోల్‌మైన్ అనుమతులు లభించాయి. ఈ గని మట్టి తొలగింపు పనులు నడుస్తుండగా, త్వరలోనే బొగ్గు వెలికితీతను ప్రారంభించనున్నారు. కొత్త బొగ్గు గనులపై సింగరేణి సీఎండీ బుద్ధ ప్రకాశ్ జ్యోతి సమీక్షను నిర్వహించారు. కొత్త ప్రాజెక్ట్‌లు అందుబాటులోకి వస్తే 20 ఏండ్ల పాటు బొగ్గు ఉత్పత్తి జరగనుందన్నారు. 2027–28 ఆర్థిక సంవత్సరంలో సింగరేణిలో నాలుగు గనులు మూతపడుతుండగా, దీంతో 12.51 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి నిలిచిపోనున్నది. దీంతో కొత్తగా ప్రారంభించే గనుల ద్వారా ఈ లోటును భర్తీచేసుకునే అవకాశమేర్పడనుంది. గనుల ప్రారంభానికి, అనుమతులు పొందేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## హీట్ బీటర్స్.. కూల్‌గా ఉంచే బెస్ట్ గాడ్జెట్స్!

వేసవిలో ఎండ ఎంత పెరిగినా, మిమ్మల్ని మాత్రం కూల్‌గా ఉంచే బెస్ట్ హెల్పర్సే ఈ చిన్న గాడ్జెట్స్! ఇవి వేసవి కాలంలో చాలా ఉపయోగపడతాయి. ధర కూడా కొంత తక్కువగానే ఉండటం గమనార్హం. వీటి గురించి మరిన్ని వివరాలు ఇక్కడ..

**చల్లని టచ్‌తో గ్లోయింగ్ స్కిన్!**

వేసవిలో కూడా మీ ఫేస్ ఎప్పుడూ ఫ్రెష్‌గా, గ్లోయింగ్‌గా కనిపించాలని అనుకుంటున్నారా? అయితే ఈ చిన్న ఐస్ రోలర్ బ్యూటీ టూల్ మీ డైలీ స్కిన్ కేర్‌లో ఒక సూపర్ హెల్పర్ అవుతుంది. దీనిని ఫ్రిజ్‌లో కొద్దిసేపు పెట్టి, తర్వాత ముఖంపై నెమ్మదిగా రోల్ చేస్తే చల్లని థెరపీ లభిస్తుంది. ఇది ముఖానికి రిఫ్రెషింగ్ ఫీలింగ్ ఇచ్చి, పఫీనెస్ తగ్గించడంలో, స్కిన్ మరింత ఫ్రెష్‌గా కనిపించడంలో సహాయపడుతుంది. సిలికాన్‌తో తయారైన ఈ రోలర్ మళ్లీ మళ్లీ వాడుకునేలా డ్యూరబుల్‌గా డిజైన్ చేశారు. నీళ్లు లేదా గ్రీన్ టీ, రోజ్ వాటర్ లాంటి వాటితో ఫ్రీజ్ చేసి మీకు నచ్చిన విధంగా ఉపయోగించుకోవచ్చు. ధర కేవలం రూ. 140 మాత్రమే!

**మెడలోనే రక్షణ కవచం!**

బయట అడుగు పెడితే చాలు... దుమ్ము, ధూళి, పొగతో ఊపిరి పీల్చుకోవడం ఇబ్బందిగా ఉందా? అయితే వేరబుల్ పోర్టబుల్ ఎయిర్ ప్యూరిఫైయర్ మీ దగ్గర ఉండాల్సిందే! ఇది మీ మెడలో ఉంటే చాలు, మీరు ఎక్కడికి వెళ్లినా చల్లని, స్వచ్ఛమైన గాలి మీ వెంటే ఉంటుంది! గాలిలోని అత్యంత సూక్ష్మమైన కాలుష్య కణాలను, పొగను సెకన్లలో తొలగించి, ఇది గాలిని 99 శాతం స్వచ్ఛంగా మారుస్తుంది. పైగా ఫిల్టర్ మార్చాల్సిన అవసరం లేకుండా సులభంగా వాడుకునేలా



డిజైన్ చేశారు. ట్రావెల్‌లో, ఆఫీస్‌లో లేదా బయట ఎక్కువసేపు ఉండాల్సిన వారికి ఇది ఒక స్మార్ట్ సపోర్ట్. ధర కేవలం రూ. 3,200.

**కూల్‌గా గేమ్ ఆడండి!**

వీడియో గేమ్స్ ఆడేటప్పుడు లేదా వీడియోలు ఎక్కువసేపు చూస్తుంటే ఫోన్ వేడెక్కి స్లో అవుతుందా? అయితే ఈ చిన్న 'ఫోన్ కూలర్' మీకు ఒక సూపర్ సొల్యూషన్. ఈ కూలర్‌ను ఫోన్‌కు జత చేస్తే చాలు, వేడి త్వరగా తగ్గించి ఫోన్‌ను కూల్‌గా ఉంచుతుంది. రెండు పవర్ మోడ్స్ ఉండటంతో అవసరానికి తగ్గట్టు కూలింగ్ లెవల్‌ను ఎంచుకోవచ్చు. గేమింగ్, వీడియో స్ట్రీమింగ్ లేదా లాంగ్ కాల్స్ సమయంలో ఇది మంచి సపోర్ట్‌గా ఉంటుంది. చిన్న సైజ్‌లో ఉండటం వల్ల ఫోన్ పట్టుకున్నప్పుడు ఏ అసౌకర్యం కలగదు. పైగా ఎక్కువ శబ్దం చేయకుండా నిశ్శబ్దంగా పనిచేస్తుంది. ధర కేవలం రూ. 1,100.

## సెమాగ్లుటైడ్ ధరలు తగ్గాయ్

**హైదరాబాద్:** ప్రపంచవ్యాప్తంగా మధుమేహం, ఊబకాయం చికిత్సలో సంచలనం సృష్టిస్తున్న సెమాగ్లుటైడ్ మందుల మార్కెట్‌లో అనూహ్య మార్పులు చోటుచేసుకుంటున్నాయి. ఒకప్పుడు చుక్కలనంటిన ఈ మందు తయారీకి వాడే యాక్టివ్ ఫార్మాస్యూటికల్ ఇంగ్రేడియెంట్ (ఏపీఐ) ధరలు ఇప్పుడు అమాంతం నేల చూపులు చూస్తున్నాయి. గత ఏడాది కాలంలో ఈ ధరలు 80 శాతం మేర పడిపోవడం విశేషం. ముఖ్యంగా భారత మార్కెట్‌లో సెమాగ్లుటైడ్ పేటెంట్ గడువు మార్చిలో ముగియడంతో, దేశీయ ఫార్మా దిగ్గజాలు రంగంలోకి దిగడం ఈ ధరల పతనానికి ప్రధాన కారణంగా నిలుస్తోంది. ఈ పరిణామం భారతీయ జెనరిక్ కంపెనీలకు వరంగా మారింది. సామాన్య వ్యాధిగ్రస్తులకు బరువు తగ్గే మందులు అతి తక్కువ ధరకే అందుబాటులోకి రానున్నాయి. గతంలో సెమాగ్లుటైడ్ ఏపీఐ సరఫరా డానిష్ ఫార్మా దిగ్గజం నోవో నార్డిస్క్ వంటి కొన్ని కంపెనీల చేతుల్లోనే ఉండేది. దీంతో మార్కెట్లో ఒక గ్రాము సెమాగ్లుటైడ్ ఏపీఐ ధర ఏకంగా 900 డాలర్ల (రూ.83,000) వరకూ పలికేది. కానీ, ప్రస్తుతం ఈ ధరలు అమాంతం 160 డాలర్ల (రూ.14,500)కు పడిపోయాయి.

**దేశీయ కంపెనీల కన్ను..**

భారత్‌లో సుమారు 10 కోట్లకు పైగా మధుమేహ వ్యాధిగ్రస్తులు, 13.5 కోట్లకు పైగా ప్రజలకు ముందస్తు మధుమేహం ఉన్నట్లు అంచనా. 25 కోట్ల మంది ఊబకాయంతో బాధపడుతున్నారు. దీంతో ఈ మందులకు దేశీయంగా భారీ గిరాకీ ఉంటుందని దేశీయ కంపెనీలు భావిస్తున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా 2030 నాటికి బరువు తగ్గించే మందుల మార్కెట్ రూ.94,000 కోట్లకు (100 బిలియన్ డాలర్లు) చేరుకుంటుందని గోల్డ్‌మన్ శాక్స్ అంచనా వేసింది. ఇందులో భారత మార్కెట్ విలువ రూ.9,300 కోట్లుగా ఉంటుందని నిపుణులు భావిస్తున్నారు. ఈ అవకాశాన్ని అందిపుచ్చుకునేందుకు భారత్‌లోని దాదాపు 50కి పైగా కంపెనీలు సెమాగ్లుటైడ్ జనరిక్ ఔషధాన్ని విడుదల చేశాయి.



**తక్కువ ధరకే..**

ప్రపంచ ఫార్మా రాజధానిగా పిలిచే హైదరాబాద్ ఈ మార్కెట్‌ను శాసించే దిశగా అడుగులు వేస్తోంది. డాక్టర్ రెడ్డీస్, నాట్కో, హెటిరో, ఎంఎస్ఎన్ ఫార్మాలు సెమాగ్లుటైడ్ జనరిక్ ఔషధాన్ని మార్కెట్లోకి తీసుకొచ్చాయి. సన్‌ఫార్మా, జైడస్ లైఫ్ సైన్సెస్, గ్లెన్‌మార్క్, లుపిన్, ఎరిస్ లైఫ్ సైన్సెస్ వంటి సంస్థలూ పోటీపడుతున్నాయి. ఏడాది క్రితం వరకూ నోవో నార్డిస్క్ ఉత్పత్తులైన వెగోవీ ఖర్చు నెలకు రూ.16,400, ఓజెంపిక్ ఖర్చు నెలకు రూ.11,000 వరకూ ఉండేవి. పేటెంట్ ముగిసిన తర్వాత దేశీయ సంస్థలు జనరిక్ వెర్షన్ల ధర నెలకు రూ.1,290 నుంచి రూ.4,200 వరకూ అందిస్తున్నాయి. మరోవైపు ఈ విభాగంలో తన గుత్తాధిపత్యం కాపాడుకునేందుకు నోవో నార్డిస్క్ సైతం తన మందుల ధరలను దాదాపు 48 శాతం మేర తగ్గించింది.

**నోటి మాత్రల రూపంలోనూ..**

ప్రస్తుతం ప్రీ–ఫిల్డ్ డిస్పోజబుల్ పెన్ రూపంలో వస్తున్న ఈ ఔషధాలు.. రానున్న కొన్ని రోజుల్లో మాత్రల రూపంలోనూ అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది. ఇప్పటికే ఈ విషయంలో డాక్టర్ రెడ్డీస్‌కు గత నెలలోనే సీడీఎస్‌సీఈ అనుమతినిచ్చింది. వీటి ఉత్పత్తి ఎప్పటి నుంచి అనే విషయంలో ప్రస్తుతం స్పష్టత లేదు. మాత్రల రూపంలో అందుబాటులోకి వస్తే.. ఖర్చు మరింత తగ్గుతుందని అంచనా. అంతేకాకుండా, గ్రామీణ ప్రాంతాలకూ ఈ మందును సరఫరా చేయడం సులభం అవుతుంది. రాబోయే రెండేళ్లలో సెమాగ్లుటైడ్ మాత్రల మార్కెట్ 60 శాతానికి చేరుతుందని అంచనా. కొన్ని చైనా సంస్థలూ ఈ జీఎల్‌పీ–1 (గ్లూకగాన్–లైక్ పెప్టైడ్) ఔషధాల నోటి మాత్రల అభివృద్ధిని వేగవంతం చేశాయి. ఇవి అందుబాటులోకి వస్తే ధరల యుద్ధం మరింత పెరిగే అవకాశం ఉంది.

## చెపాక్‌లో ఉర్విల్ ఊచకోత..

## ఎనిమిదో ఓటమితో లక్నో ఔట్..!

లీగ్ దశ ఆఖర్లో గొప్పగా ఆడుతున్న సొంతగడ్డపై చెన్నై సూపర్ కింగ్స్ భారీ లక్ష్యాన్ని ఉఫ్‌మనిపించింది. చెపాక్‌లో ఉర్విల్ పటేల్(65) రికార్డు అర్ధ శతకంతో మెరవగా.. లక్నో సూపర్ జెయింట్స్ (౹ూ+)పై సీఎస్కే 5 వికెట్లతో జయభేరి మోగించింది. 204 పరుగుల ఛేదనలో లక్నో బౌలర్ల భరతం పట్టిన ఉర్విల్.. కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్(42)తో గెలుపు తోవలో నడిపాడు. కానీ.. మిడిల్ ఓవర్లలో షాదాబ్, దిగ్వేశ్ రథీల విజృంభణతో మ్యాచ్ లక్నోవైపు మళ్లింది. కానీ, డెత్ ఓవర్లలో ఇంప్యాక్ట్ సబ్ ప్రశాంత్ వీర్(18 నాటౌట్), శివం దూబే(15 నాటౌట్)లు కళ్లుచెదిరే సిక్సర్లతో లక్నో ఆశల్ని ఆడియాసలు చేశారు. పసుపు జెర్సీలతో నిండిపోయిన చెపాక్ స్టేడియంలో చెన్నై సూపర్ కింగ్స్ విజయ గర్జన చేసింది. బౌలర్లు ప్రత్యర్థికి భారీ స్కోర్ సమర్పించిన చోట.. కుర్రాడు ఉర్విల్ పటేల్(65 : 23 బంతుల్లో 2 ఫోర్లు, 8 సిక్సర్లు) ఆకాశమే హద్దుగా విరుచుకుపడగా లక్నో బౌలర్లు బెంబేలెత్తిపోయారు. ఆఖర్లో ఉత్కంఠ నెలకొన్నప్పటికీ.. డెత్ ఓవర్లలో ఇంప్యాక్ట్ సబ్ ప్రశాంత్ వీర్(18 నాటౌట్), శివం దూబే(15 నాటౌట్)లు ఒత్తిడికి లోన్వకుండా చెన్నైకి 5 వికెట్ల విజయాన్ని కట్టబెట్టారు. ఆరో విక్టరీతో 12 పాయింట్లు సాధించిన చెన్నై.. టాప్–5లో నిలిచింది. 11 మ్యాచుల్లో ఎనిమిదింటా ఓడిన లక్నో ప్లే ఆఫ్స్ రేసు నుంచి వైదొలిగింది.

లక్నో నిర్దేశించిన భారీ ఛేదనను ఓపెనర్ శాంసన్(28)ను ధాటిగా ఆరంభించాడు. బౌండరీలో చెలరేగిన సంజూను దిగ్వేశ్ రథీ బౌల్డ్ చేసి తొలి వికెట్ అందించాడు. అవేశ్ ఖాన్‌ను వణికించిన ఉర్విల్ పటేల్(65) చివరి మూడు బంతుల్ని స్టాండ్స్‌లోకి పంపగా 5 ఓవర్లకే చెన్నై స్కోర్ డెబ్బై దాటింది. ఆ తర్వాతి ఓవర్లో దిగ్వేష్‌ను వదలని ఉర్విల్.. మూడు సిక్సర్లు, ఒక ఫోర్‌తో స్టేడియాన్ని హోరెత్తించాడు. వరసగా రెండు ఓవర్లలో 25 చొప్పున రన్స్ రావడంతో పవర్ ప్లేలో సీఎస్కే వికెట్ నష్టానికి 97 పరుగులు చేసింది.

పవర్ ప్లే తర్వాత సింగిల్‌తో 13 బంతుల్లోనే ఉర్విల్ అర్ధ శతకంతో రికార్డు నెలకొల్పాడు. ఆదే ఊపులో.. ఆడిన అతడు.. కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్(42)తో చెన్నైని గెలుపు దిశగా నడిపాడు. షాదాబ్ ఓవర్లో అవేశ్ చేతికి చిక్కడంతో తెరపడింది. అప్పటికే సగం లక్ష్యం కరిగిపోవడంతో చెన్నైకి భారీ విజయం పక్కా అనిపించింది. కానీ, షాదాబ్ ఓవర్లో గైక్వాడ్ బౌల్డవ్వగా.. బ్రెవిస్(10)ను రథీ బౌల్డ్ చేశాడు. ఫామ్‌లో ఉన్న కార్తిక్ శర్మ(20)ను అవేశ్ పెవిలియన్ పంపడంతో ఇంప్యాక్ట్ సబ్‌గా ప్రశాంత్ వీర్(18 నాటౌట్) వచ్చాడు. 18 బంతుల్లో 30 రన్స్ అవసరమవ్వగా.. ప్రిన్స్ 9 రన్సే ఇవ్వడంతో ఉత్కంఠ మొదలైంది. రథీ, పూరన్ క్యాచ్ వదిలేయడంతో బతికిపోయిన ప్రశాంత్ రెండు సిక్సర్లతో మెరవగా.. మర్క్‌రమ్ వేసిన ఇన్నింగ్స్ ఆఖరి ఓవర్లో శివం దూబే(15 నాటౌట్) తొలి రెండు బంతుల్ని స్టాండ్స్‌లోకి పంపాడు. దాంతో 5 వికెట్లతో గెలుపొందిన సీఎస్కే 12 పాయింట్లతో ప్లే ఆఫ్స్ రేసులోకి దూసుకొచ్చింది.






ఉర్విల్ తుఫాన్ ఇన్నింగ్స్‌కు

**రెచ్చిపోయిన ఇంగ్లిస్**

పంతొమ్మిదో సీజన్‌లో ప్లే ఆఫ్స్ రేసులో లేని లక్నో సూపర్ జెయింట్స్ భారీ స్కోర్ కొట్టింది. ఓపెనర్ జోష్ ఇంగ్లిస్(85) అర్ధ శతకంతో భారీ స్కోర్‌కు పునాది వేశాడు. కానీ, ఓవర్టన్(3–36), అన్షుల్ కంబోజ్(2–47)లు వికెట్ల వేటతో మిడిలార్డర్‌కు బ్రేకులు వేశారు. షాదాబ్ అహ్మద్(43 నాటౌట్), హిమ్మత్ సింగ్(17) డెత్ ఓవర్లలో ధనాధన్ ఆడి స్కోర్ రెండొందలు దాటించారు. ఒకదశలో 230 ప్లస్ కొట్టేలా కనిపించినా చివరకు వీరిద్దరి కృషి ఫలితంగా లక్నో 203కు పరిమితమైంది.

## స్పోర్ట్స్

### ఐపీఎల్‌లో సంచలనం.. రికార్డు హాఫ్ సెంచరీ బాదిన అన్‌క్యాప్డ్ ప్లేయర్..!



ఐపీఎల్‌లో అన్‌క్యాప్డ్ ప్లేయర్ ఉర్విల్ పటేల్ చరిత్ర సృష్టించాడు. పంతొమ్మిదో సీజన్‌లో తొలిసారి బ్యాట్ ఝులిపించిన ఈ చెన్నై చిన్నోడు రికార్డు అర్ధ శతకంతో రికార్డు నెలకొల్పాడు. చెపాక్ స్టేడియంలో పూనకం వచ్చినట్టే ఆడిన ఉర్విల్.. ఏకంగా 13 బంతుల్లోనే యాభై రన్స్‌తో చెలరేగాడు. తద్వారా ఈ మెగా టోర్నీ చరిత్రలో అత్యంత వేగవంతమైన హాఫ్ సెంచరీతో యశస్వీ జైస్వాల్(ఘంష్ఘుంజఱ జీఖఅంఘుశ్రీ) రికార్డను సమం చేశాడీ హిట్టర్. చెపాక్ స్టేడియంలో సిక్సర్ల వర్షం కురిపించాడు ఉర్విల్ పటేల్. లక్నో సూపర్ జెయింట్స్ బౌలర్లను ఊచకోత కోసిన ఉర్విల్.. ఎదుర్కొన్న ఎనిమి ది బంతులను.. 1, 6, 6, 6, 6, 4, 6 గా మలిచి అర్ధ శతకానికి చేరువయ్యాడు. అవేశ్ ఖాన్, దిగ్వేజ్ రథీ బౌలింగ్‌ను తుత్తునియలు చేసిన ఉర్విల్.. షమీ, షాదాబ్‌ను ఉతికేస్తూ 13 బంతుల్లోనే హాఫ్ సెంచరీతో చరిత్ర లిఖించాడు.

కోల్‌కతా నైట్ రైడర్స్(ఖఖ=)పై 2023లో యశస్వీ జైస్వాల్ నెలకొల్పిన వేగవంతమైన ఫిఫ్టీ రికార్డును ఉర్విల్ సమం చేశాడు. కమిన్స్, కేఎల్ రాహుల్, రొమారియో షెపర్డ్ 14 బంతుల్లో అర్ధ శతకంతో ఆ తర్వాతి స్థానాల్లో కొనసాగుతున్నారు.

**ఐపీఎల్‌లో ఫాస్టెస్ట్ వీళ్లే..**

యశస్వీ జైస్వాల్ (రాజస్థాన్ రాయల్స్)– 13 బంతుల్లో -- కోల్‌కతాపై 2023లో.
ఉర్విల్ పటేల్ (చెన్నై సూపర్ కింగ్స్) -- 13 బంతుల్లో -- లక్నోపై 2026లో.
కేఎల్ రాహుల్(పంజాబ్ కింగ్స్) -- 14 బంతుల్లో -- ఢిల్లీ క్యాపిటల్స్‌పై 2018లో.
ప్యాట్ కమిన్స్(కోల్‌కతా నైట్ రైడర్స్) -- 14 బంతుల్లో ముంబై ఇండియన్స్‌పై 2022లో.
రొమారియో షెపర్డ్(ఆర్సీబీ)– 14 బంతుల్లో -- చెన్నై సూపర్ కింగ్స్‌పై 2025లో

# దళిత యువకుని దారుణ హత్య.. గాడిదల గండి సమీపంలో కుళ్లిన మృతదేహం లభ్యం

**మంథని :** రామగిరి మండలం సింగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన జూల వంశీ అనే దళిత యువకుడు దారుణ హత్యకు గురయ్యాడు. మంథని మండలం గాడిదల గండి సమీపంలో కుళ్ళిన స్థితిలో ఆయన మృతదేహం ఆదివారం ఉదయం లభ్యమైంది. ఏప్రిల్ 30న వంశీ కనబడకుండా పోవడంతో మూడు నాలుగు రోజుల తర్వాత అతని కుటుంబ సభ్యులు గోదావరిఖని టూ టౌన్ పోలీస్ స్టేషన్లో మిస్సింగ్ కేసు నమోదు చేశారు. మృతుడి కాల్ డేటా ఆధారంగా హైదరాబాద్ కు సంబంధించిన ఒక యువతి ని కలవడానికి వెళ్ళినట్లు గుర్తించిన పోలీసులు ఆ యువతిని అతని భర్తను తీసుకొచ్చి విచారణ చేయడంతో అసలు విషయం వెలుగులోకి వచ్చినట్లు సమాచారం.

**లవ్ ఎఫైరే హత్యకు కారణమా?**

సింగిరెడ్డిపల్లికి చెందిన వంశీ అదే గ్రామానికి చెందిన ఒక యువతి తో ప్రేమ వ్యవహారం నడిపాడు. తర్వాత క్రమంలో ఆమె వేరొకరిని ప్రేమ వివాహం చేసుకోవడంతో ఇద్దరి మధ్య బ్రేకప్ అయినట్లు తెలిసింది. కాగా ఇటీవల గ్రామ దేవతల కొలుపు సందర్భంగా తిరిగి గ్రామానికి వచ్చిన యువతితో మళ్లీ అతను చనువుగా వ్యవహరించడంతో ఇద్దరి మధ్య ఫోన్ సంభాషణలు మొదలయ్యాయి. ఇది తెలిసిన ఆ యువతి భర్త చాకచక్యంగా ఆ యువతి తోటే అతన్ని ఏప్రిల్ 30న హైదరాబాద్కు పిలిపించి హత్య చేసి అతని శవాన్ని మంథని సమీపంలోని గాడిదల గండిలో వేసినట్లు పోలీసుల ముందు ఒప్పుకోవడంతో వంశీ మృతదేహం కుళ్ళిన స్థితిలో లభ్యమైనట్లు సమాచారం. హత్య జరిగి సుమారు పది రోజులు కావడంతో అతని మృతదేహం పూర్తిగా కుళ్లిన స్థితిలో లభ్యమైంది.

# జలం లేని భూపాలపల్లి జిల్లా ఆస్పత్రి

**జయశంకర్ భూపాలపల్లి :** సమైక్య పాలన సంకెళ్లు తెంచుకుని ఆవిర్భవించిన తెలంగాణ రాష్ట్రంలో నాటి సీఎం గా కేసీఆర్ వైద్యం, విద్య, నీటి వనరులపై ప్రత్యేక దృష్టి సారించారు. కేసీఆర్ సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం భూపాలపల్లిలోని కేటీపీపీలో ఏర్పాటు చేసిన సభలో 100 పడకల ఆస్పత్రిని మంజూరు చేశారు. పక్కనే ఉన్న మహారాష్ట్ర ప్రజలకు సైతం సేవలందించేలా నిర్మాణం చేశారు. జిల్లా కేంద్రంలో దవాఖానతో పాటు టీ డయాగ్నొస్టిక్స్‌ను సైతం అందుబాటులోకి తీసుకురాగా ప్రైవేట్ హాస్పిటల్స్‌కు దీటుగా వైద్య సేవలందాయి.తెలంగాణ వార్తలు ప్రస్తుతం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ రెండున్నరేళ్ల పాలనలో మళ్లీ సీన్ రివర్స్ అయింది. ఉన్నతాధికారుల పర్యవేక్షణ కొరవడింది. కనీసం ఆస్పత్రిలో తాగునీరు దొరకని పరిస్థితి దాపురించింది. మరుగుదొడ్ల కోసం మున్సిపాలిటీ వాటర్ ట్యాంకర్ల ద్వారా నిత్యం నీరు సరఫరా అవుతున్నదంటే పరిస్థితి ఎంత దయనీయంగా ఉందో అవగతమవుతుంది. వేసవి సమీపిస్తే తాగునీటి ఎద్దడి ప్రారంభమవుతుందని తెలిసినా అధికార యంత్రాంగం, ప్రభుత్వం ఎలాంటి యాక్షన్ ప్లాన్ రూపొందించలేదు. ఇంత పెద్ద ఆస్పత్రిలో నీళ్లు దొరకక రోగులు, అటెండెంట్లు తీవ్ర ఇబ్బందులు పడుతూ ప్రభుత్వ పనితీరును ఎండగడుతున్నారు.

**ముందుచూపు లేని సర్కారు**

భూపాలపల్లిలోని మంజూర్‌నగర్‌లో ఏర్పాటు చేసిన జిల్లా ప్రధాన వైద్యశాలలో కేసీఆర్ ముందు చూపుతో అన్ని రకాల



వైద్య సేవలు అందుబాటులోకి వచ్చాయి. నిత్యం సుమారు 700 వరకు ఓపీ నమోదవుతున్నది. నెలకు సుమారు 100 నుంచి 150 డెలివరీలు, ఇతర జనరల్ సర్జరీలు జరుగుతున్నాయి. ఇంత పెద్ద ఆస్పత్రిని నీటి సమస్య పట్టి పీడిస్తున్నది. దవాఖానకు వచ్చే ఔట్ పేషెంట్లు, అడ్మిట్ అయిన వారు, అటెండెంట్లు గొంతు తడుపుకోవడానికి నీళ్ల బాటిల్‌లు కొనుక్కోవాల్సిందే. హాస్పిటల్‌లో ఎక్కడ చూసినా వాటర్ బాటిల్‌లే దర్శనమిస్తాయి. గతంలో ఇక్కడ అన్నదానం చేసిన స్వచ్ఛంద సంస్థలు నీటి సమస్యతో నిలిపివేశాయి. ఇదిలా ఉండగా ఆస్పత్రిలో ఏ మరుగుదొడ్డి చూసినా నీళ్లు లేక కంపుకొడుతున్నాయి. మున్సిపల్ వాటర్ ట్యాంకర్లతో నీళ్లు తెప్పించి తాత్కాలికంగా శుభ్రం చేయించినా ఫలితం లేదు. మరుగుదొడ్లకు వెళ్లలేకపోతున్నట్లు రోగులు వాపోతున్నారు. పేషెంట్లు సైతం బహిర్భూమికి వాటర్ బాటిల్‌లు పట్టుకుని బయటకు వెళ్లాల్సిన పరిస్థితి వస్తుందంటే ప్రజా పాలన ఎలా ఉందో అవగతమవుతుంది. వేసవి వస్తే నీటికి ఇబ్బంది ఉంటుందని తెలిసీ అధికారులు, ప్రజాప్రతినిధులు అందుకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందించడంలో విఫలమయ్యారని, హాస్పిటల్ ఆవరణలో అమృత్ 2.0 పథకం కింద నిర్మిస్తున్న ట్యాంకును ముందు చూపుతో త్వరితగతిన పూర్తి చేయిస్తే ఈ పరిస్థితి వచ్చేది కాదని పలువురు వైద్యులు చెబుతున్నారు.

# బండి భగీరథ్‌పై పోక్సో కేసు పెట్టలేదు.. బాల్క సుమన్ కీలక వ్యాఖ్యలు

కేంద్ర మంత్రి బండి సంజయ్ కొడుకు భగీరథ్‌పై పోక్సోకేసు నమోదు చేయలేదని చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ తెలిపారు. బాధిత మైనర్ బాలిక కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కేసుపై సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ ఎందుకు స్పందించడం లేదని నిలదీశారు. మంచిర్యాల జిల్లా క్యాతనపల్లి మున్సిపల్ చైర్మన్ ఎన్నిక సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసుల విషయంలో రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఇవాళ బాల్క సుమన్ హాజరయ్యారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ పాలనపై విమర్శలు గుప్పించారు. చెన్నూరు నియోజకవర్గంలో వద్దుకొనే పరిస్థితి లేదని బాల్క సుమన్ అన్నారు. మంత్రి వివేక్‌కు కలెక్టర్ గుమాస్తా లాగా పనిచేస్తున్నారని విమర్శించారు. మంత్రి వివేక్ రైతులను పట్టించుకోవడం లేదని ఆరోపించారు. అకాల వర్షాల కారణంగా ప్రమాదవశాత్తూ లక్సెట్టిపేటలో నలుగురు రైతులు చనిపోతే ఎందుకు పరామర్శించలేదని మండిపడ్డారు.

# గీత కార్మికులకు సబ్సిడీతో జీవన ఆధారం కల్పించాలి : మాజీ మంత్రి జీవన్ రెడ్డి

**సారంగపూర్ :** ప్రమాదకరమైన వృత్తిలో ఉన్న గీత కార్మికులకు ప్రభుత్వం సబ్సిడీ సౌకర్యాలు ఇచ్చి జీవన ఆధారం కల్పించాలని మాజీ మంత్రి జీవన్ రెడ్డి కోరారు. జగిత్యాల జిల్లా సారంగపూర్ మండలం లచ్చక్క పేట గ్రామంలో రేణుక ఎల్లమ్మ తల్లి ప్రాణ ప్రతిష్ట, పట్నాల మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఎల్లమ్మ తల్లి ఆశీర్వచనాలు ,దీవెనలు గీత కార్మికుల పైన ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు.అన్నింటి కన్నా ప్రమాదకరమైన వృత్తి గౌడ సోదరుల గీత వృత్తి అని,గీత కార్మికులకు ఈత వనానికి 50 శాతం సబ్సిడీ ప్రభుత్వం కల్పించాలని డిమాండ్ చేశారు. గ్రామాల్లో బెల్ట్ షాపులతో గౌడ సోదరుల వృత్తికి ప్రమాదం ఏర్పడిందని అన్నారు. ప్రభుత్వం బెల్ట్ షాపులను నిషేధిస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా బెల్ట్ షాపులను ఎత్తివేయాలని కోరారు.

# సెల్‌ఫోన్ చూడొద్దన్నందుకు ఇంటర్ విద్యార్థి ఆత్మహత్య

**హైదరాబాద్ :** సెల్‌ఫోన్‌ను తరచూ చూడొద్దన్నందుకు ఓ విద్యార్థి బలవన్మరణానికి పాల్పడ్డాడు. ఈ విషాదకర సంఘన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేటలో చోటు చేసుకుంది. ఎస్ఐ అఖిల తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. అశ్వరావుపేటకు చెందిన సంకుల పవన్ కుమార్ హైదరాబాద్‌లోని ప్రైవేట్ కాలేజీలో ఇంటర్ చదువుతున్నాడు. వేసవి సెలవులకు ఇంటికి వచ్చిన పవన్ అదే పనిగా సెల్ చూడొద్దని ఈనెల 7న తండ్రి రాజు మందలించడంతో మనస్థాపం చెందిన పవన్ గడ్డి మందు తాగాడు. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే హాస్పిటల్‌కు తరలించారు. చికిత్స పొందుతూ పవన్ మృతి చెందాడు. తండ్రి రాజు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.




Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com